



# ప్రజాప్రశ్న


తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 160, పేజీలు - 08

శుక్రవారం, అక్టోబర్ 18, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







## మూసీ పునరుజ్జీవానికి ప్రయత్నిస్తున్నాం

### - సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

- మూసీ ప్రాజెక్టు వల్ల తనకేమీ ఆర్థిక ప్రయోజనం లేదన్న రేవంత్ రెడ్డి
- మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాదు.. మూసీ ప్రక్షాళన అన్న ముఖ్యమంత్రి
- మూసీ ప్రాజెక్టు అగ్రిమెంట్ విలువ రూ.141 కోట్లు అని స్పష్టీకరణ
- మూసీ ప్రాజెక్టుపై విషం ఎందుకు చిమ్ముతున్నారని ఆగ్రహం
- కేటీఆర్, హరీష్, ఈటలకు సీఎం రేవంత్ ఓపెన్ ఆఫర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై విమర్శలు చేస్తున్న వారంతా మూడు నెలల పాటు మూసీ ప్రాంతంలో ఉండి ఆ తర్వాత మాట్లాడాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఈ ప్రాజెక్టు వద్దని ప్రజలు చెబితే తాము ఆపేస్తామన్నారు. మూసి విషయాన్ని హైదరాబాద్ మాత్రమే కాదు నల్లగొండ కూడా తాగుతోందన్నారు. సెక్రటేరియట్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి పూర్తి వివరాలు వెల్లడించారు.

**- 10 నెలలుగా నిద్రాహారాలు మాని మూసీపై అధ్యయనం**

మూసీ పరివాహక ప్రాంతాల్లో 33 మంది అధికారుల బృందం పనిచేసిందిని రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతం ప్రజలను ఆదుకోవడం ఎలా అనేదానిపై దృష్టి సారించామని తెలిపారు. నగరం మధ్యలో నుంచి నది ప్రవహించే నగరం దేశంలోనే లేదు.. అలాంటి హైదరాబాద్ నగరం పాలకుల నిర్లక్ష్యంతో మురికి కూపంగా మారిందని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. మూసీకి పునరుజ్జీవనం అందిస్తాం.. మూసీ విషయంలో చరిత్ర హీనులుగా మిగలకూడదని మంచి ప్రణాళికను

2లో..

## హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణం

### - 13 మంది మంత్రులతో కేబినెట్




**చండీగఢ్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ ఆ రాష్ట్రంలో మరోసారి అధికారాన్ని చేపట్టి చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఆ రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీకి లేని విధంగా హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసి ముచ్చటగా మూడోసారి కొత్త ప్రభుత్వాన్ని నెలకొల్పింది. ఇక మరోసారి నాయబ్ సింగ్ సైనీ హర్యానా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నాయబ్ సింగ్ సైనీతోపాటు మరో 13 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.

2లో..

## తెలంగాణ మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఫిక్స్

- అక్టోబర్ 23న తేదీన సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ
- కీలక అంశాలపై చర్చించనున్నట్టు సమాచారం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. అక్టోబర్ 23వ తేదీన రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ భేటీ కానుంది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ మంత్రివర్గ సమావేశం జరగనుంది. అయితే ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం

2లో..

## నూతన, అత్యుత్తమ విధానాలతో పెట్టుబడిదారులకు ఆహ్వానం

- హర్యానా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం
- హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు
- పెట్టుబడిదారులకు సాదర స్వాగతం పలికిన వైనం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాపారవర్గాలకు పిలుపునిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆయన రెడ్ కార్పెట్ స్వాగతం పలికారు. రాష్ట్రం ఇప్పుడు సరికొత్త, అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోందని తెలిపారు. ఏపీ ఇప్పుడు పూర్తిగా వ్యాపార అనుకూలమని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లో ప్రతిభావంతులైన యువత, అద్భుత మౌలిక సదుపాయాలు, సిద్ధంగా ఉన్నట్లు చంద్రబాబు వివరించారు. పరిశ్రమ అనుభవజ్ఞులతో సమగ్ర సంప్రదింపుల తర్వాత కొత్త పాలసీ ఫ్రేమ్ వర్క్ రూపొందించినట్లు చంద్రబాబు వెల్లడించారు. వ్యవస్థాపక స్ఫూర్తిని, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యంగా పాలసీ ఫ్రేమ్ వర్క్ జరిగిందని చెప్పారు. దేశంలో అత్యుత్తమ వ్యాపార అనుకూల వ్యవస్థను నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. పారిశ్రామిక పునాదిని ఏర్పరచుకుని అభివృద్ధి చెందడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. భారతదేశంలో మరీ ముఖ్యంగా ఏపీలో పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఉత్తేజకర వృద్ధి ప్రయాణంలో తమతో కలసిరావాలని ఆయన కోరారు. వ్యాపార పరిధులు, తమ రాష్ట్ర సామర్థ్యాన్ని పరస్పరం విస్తరించుకునే అవకాశం ఇదేనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతన పెట్టుబడులు

2లో..

## 10 నెలలు, 25 సార్లు ఢిల్లీ పర్యటనలు, అయినసూ పోయిరావలె!

### - రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురక




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. పైసా పని లేకున్నా రాష్ట్రానికి రూపాయి లాభం లేకున్నా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు మాత్రం సిల్వర్ జూబ్లీ చేసుకున్నాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు 'అయినసూ పోయి రావలె హస్తినకు' అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 10 నెలల కాలంలో 25 సార్లు ఢిల్లీకి వెళ్లారని, 50 రోజులు దేశ రాజధానిలో పర్యటించారని పేర్కొన్నారు. పోను 25 సార్లు, రాను 25 సార్లు ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్ జూబ్లీ కూడా చేశావని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో తట్ట మట్టి తీసింది లేదని, కొత్తగా చేసింది అసలే లేదని విమర్శించారు. "అన్నదాతల అరిగోసలు, గాల్లో దీపాల్లా గురుకులాలు, కుంటుపడ్డ వైద్యం, గాడి తప్పిన విద్యా వ్యవస్థ అయినసూ పోయి రావలె హస్తినకు" అని చురక అంటించారు. "మూసీ పేరుతో, హైడ్రా పేరుతో పేదోళ్ల పొట్టలు కొట్టి, 420 హామీలను మడతపెట్టి మూలకు వేసి.. అయినను పోయి రావాలె హస్తినకు" అని వ్యంగ్యం ప్రదర్శించారు. పండగలు పండగల్లా లేవు ఆడబిడ్డల

2లో..

## జిహెచ్ఎంసి కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన ఇలంబర్తి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) కమిషనర్‌గా ఇలంబర్తి.కె గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, యాదగిరి రావు, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, పంకజ, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న సిసిపి శ్రీనివాస్, సిసిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా అలీ, చీఫ్ ఎంటమాలజిస్ట్ డా.రాంబాబు, , ఓ.ఎస్.డి వేణుగోపాల్, ఆయా విభాగాల సీనియర్ అధికారులు కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలి

### - వైఎస్ఆర్సీపీ వర్క్‌షాప్‌లో జగన్ కీలక వ్యాఖ్యలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తాడేపల్లిలోని తన నివాసంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో జగన్ సమావేశమయ్యారు. ఉదయం నుంచి సాగిన వర్క్‌షాప్‌లో జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలీ ఎన్నికలు అంటూ ప్రచారం సాగుతోందని అది అమలు అయితే కచ్చితంగా ఎన్నికలు వస్తాయని అన్నట్టు తెలుస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ నేతలు, కేడర్ సిద్ధంగా ఉండాలని లీడర్లకు సూచించారు. దేశంలోనే బలమైన పార్టీగా వైసీపీని మార్చాలని నేతలకు దిశీనిర్దేశం చేశారు.

**- పథకాల అమలులో మనమే టాప్: జగన్**

కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతోందని పాలన గాలికి వదిలేసిందని ఆరోపించారు జగన్. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి వాటి కోసం ఫైట్

2లో..

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్



### - గ్రూప్ - 1 అభ్యర్థులతో విడివిడిగా భేటీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల వివాదం ముదురుతోంది. మెయిన్స్ వాయిదా వేయాలంటూ అభ్యర్థుల ఆందోళనతో నగరంలో వాతావరణం హీటెక్కింది. అటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కీలక నేతలతో అభ్యర్థులతో భేటీ కావడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. గాంధీ భవన్‌లో గ్రూప్ - 1 అభ్యర్థులతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గురువారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. వారి డిమాండ్లను సావధానంగా విన్నారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని పాత జీవో 55 ప్రకారం పరీక్షలు జరగాలన్నారు. పాత నోటిఫికేషన్‌లో ఇచ్చిన 503 పోస్టుల్లో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వొద్దన్నారు. పెంచిన 60 పోస్టుల్లో మాత్రమే కొత్తగా అప్లై చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరీ ప్రకారం పరీక్షలు ఉండాలని రిజర్వేషన్ అంశాల్లో కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించి పరీక్షలు నిర్వహించాలన్నారు. దీనిపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ ఈ డిమాండ్లపై ప్రభుత్వానికి సమాచారం ఇస్తామని సాయంత్రంలోపు క్లారిటీ ఇస్తామని స్పష్టం చేశారు.

**- కేటీఆర్‌పై ఫైర్**

మరోవైపు, బీఆర్ఎస్ హయాంలో మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం

2లో..

## లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం

### - పట్టాలు తప్పిన 8 బోగీలు



**డిస్పూర్ (ప్రశ్న న్యూస్)** దేశంలో వరుస రైలు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల తమిళనాడులో జరిగిన రైలు ప్రమాద ఘటన మరువకముందే తాజాగా గురువారం అస్సాంలో మరో రైలు ప్రమాద ఘటన చోటు చేసుకుంది. అస్సాంలోని దిమా హసావో జిల్లాలో రైలు ప్రమాదం జరిగింది. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. అగర్తాలా నుంచి ముంబైకి బయల్దేరిన ఈ రైలు ఇంజిన్‌తో పాటు ఎనిమిది బోగీలు పట్టాలు తప్పాయి. అస్సాంలోని దిబలోంగ్ స్టేషన్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాద

2లో..

## మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదు


### - రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఈటల రాజేందర్ కౌంటర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు విసిరిన సవాల్‌పై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదన్నారు. అయితే మూసీని సంరక్షించుకోవాలంటే మొదట కెమికల్ నీళ్లు రాకుండా చూసుకోవాలని సూచించారు. టెక్నాలజీని వాడి మూసీ నీటిని మంచినీటిగా మార్చాలన్నారు. అదే సమయంలో మూసీ సుందరీకరణకు, పరీవాహక ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధం ఏమిటో చెప్పాలనినిలదీశారు. మురికినీటి సమస్యకు పరిష్కారం చూపిస్తే ఇళ్లు కూల్చే పరిస్థితి రాదన్నారు. అయినా సమయానికి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి మూసీని అభివృద్ధి చేస్తుందా? అని మండిపడ్డారు.

## ఫెమినా మిస్ ఇండియా 2024గా నిఖితా పోర్వాల్

### - యాంకర్ నుండి మిస్ ఇండియాగా



**ముంబై (ప్రశ్న న్యూస్)** ఈ ఏడాది మిస్ ఇండియా కిరీటం మధ్యప్రదేశ్‌కు చెందిన నిఖితా పోర్వాల్ దక్కించుకున్నారు. ముంబైలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో అన్ని రాష్ట్రాలకు చెందిన అందాల తారలు పోటీ పడగా చివరికి నిఖితా పోర్వాల్‌నే విజయం వరించింది. మిస్ ఇండియాగా నిలిచిన నిఖాతా పోర్వాల్ మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున బరిలోకి దిగనున్నారు. మిస్ ఇండియా టైటిల్ గెలిచిన తర్వాత నిఖితా పోర్వాల్ సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఇక గత ఏడాది మిస్

2లో..

# మూసీ పునరుజ్జీవానికి ప్రయత్నిస్తున్నాం

రూపొందిస్తున్నామని తెలిపారు. నదీగర్భంలో నివసిస్తున్న వారిపై ఆరు నెలల నుంచి అధికారులు సర్వే చేశారు. 1600 ఇళ్లు నదీగర్భంలో ఉన్నాయన్నారు.

**- వరదలు వస్తే ఆ నీరంతా ఎటు వెళ్లాలి ?**

వరదలు వచ్చి, ట్రాఫిక్ జామ్ అయినప్పుడు ప్రజలు ప్రభుత్వాన్ని తిట్టడం లేదా రోడ్లపై పడిన వర్షపునీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా అలాగే రోడ్లపై ఉండాలా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మూసీ విషం హైదరాబాద్లోనే కాదని, నల్లగొండలోనూ పారుతోందన్నారు. రదలు వచ్చి నగరం మునిగిపోతే అప్పటికప్పుడు ఏమీ చేయలేమన్నారు. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల భవిష్యత్ కోసమే మూసీ ప్రాజెక్ట్ పునర్జీవన కార్యక్రమం చేపట్టామని అన్నారు. 10 నెలలుగా నిద్రాహారాలు మాని అధికారులు మూసీపై పని చేశారని మొత్తం 33 బృందాలు మూసీపై అధ్యయనం చేశాయని తెలిపారు.

**- ఎక్కడా చర్చకు సవాల్ - సెక్యూర్టీ లేకుండా వస్తా!**

అభివృద్ధిని ఎవరో ఒకరు వ్యతిరేకిస్తూనే ఉంటారు, అధికారం కోల్పోయిన వాళ్లు ప్రతిదీ అడ్డుకోవాలని చూస్తున్నారని రేవంత్ విమర్శించారు. అధికారులు, మంత్రుల ముసుగులో దోచుకున్న బందిపోటు దొంగలు వాళ్లని మండిపడ్డారు. అలాంటి వాళ్లు మూసీని అడ్డుకుంటున్నారు యూట్యూబ్లతో అధికారం వస్తుందని అనుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్, మీ నియోజకవర్గానికే వస్తా రచ్చబండ నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. కొండపోచమ్మ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ ఎక్కడికైనా సెక్యూరిటీ లేకుండా వస్తానన్నారు. మూసి ప్రక్షాళన వద్దని ప్రజలు చెబితే ఆపేస్తామన్నారు.

**- అసెంబ్లీలో చర్చిద్దాం రండి**

మూసీపై అఖిలపక్ష సమావేశం పెట్టాలనుకున్నామని అయితే దాని కంటే అసెంబ్లీ పెద్దది కాబట్టి అసెంబ్లీలో చర్చించడానకి రావాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు చర్చిద్దామన్నారు. ఇది సవాల్ కోసం కాదని సలహాలు, సూచనలు కోసమన్నారు. అసెంబ్లీలో మీకున్న అనుమానాలు బయట పెట్టాలని తాను సమాధానం చెబుతానన్నారు.

**- ముగ్గురు కాంగ్రెస్ ప్రధానుల వల్లే దేశాభివృద్ధి**

ప్రపంచంలో ఎక్కడ మేధావులు అవసరమైనా దేశం నుంచే ఎగుమతి చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ వల్లే ఇది సాధ్యమైంది దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ కారణం కంప్యూటర్తో ఉద్యోగాలు, ఆదాయాలు పెరిగాయి కాంగ్రెస్ విజన్తోనే దేశం ముందడుగు వేసింది. అప్పటి ప్రధాని పీవీ సరళీకృత విధానాలతో ప్రపంచంలోని దేశాలు ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నాయి. నెహ్రూ, రాజీవ్, పీవీ ముగ్గురు ప్రధానుల వల్ల దేశం అభివృద్ధి బాటలో నడిచింది. రాజీవ్ గాంధీ ఈ దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లారు. మాజీ ప్రధాని నెహ్రూ నుంచి రాజీవ్ వరకూ గొప్ప విధానాలు తెచ్చారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పెట్టుబడిలో సరళీకృత విధానాలు తెచ్చారు. మన బడ్జెట్ లక్షల కోట్లకు తీసుకురావడం వెనక ఆయన కృషి ఉందని రేవంత్ తెలిపారు.

# హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణం

ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీలు హాజరయ్యారు. వీరితోపాటు దేశంలోని 18 ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు కూడా హాజరయ్యారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారు. చండీగఢ్ సమీపంలోని పంచకుల పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో 54 ఏళ్ల నాయబ్ సింగ్ సైనీతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణ స్వీకారం చేయించారు. ఇక ప్రమాణ స్వీకారానికి ముందు వాల్మీకి ఆలయంలో నాయబ్ సింగ్ సైనీ పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా అభివృద్ధిలో వేగంగా ముందుకువెళ్తుందని సీఎం చెప్పారు. 1970లో పుట్టిన నాయబ్ సింగ్ సైనీ రాజకీయాల్లోకి వచ్చి 3 దశాబ్దాలు అవుతోంది. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలో రాజకీయాల్లోకి వచ్చిన సైనీ.. 2014లో నారాయిన్గఢ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 2016లో మంత్రి పదవి దక్కించుకున్నారు. అప్పటి నుంచి తన రాజకీయ ప్రస్థానం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఈ క్రమంలోనే 2019 లోక్సభ ఎన్నికల్లో కురుక్షేత్ర నుంచి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిర్మల్ సింగ్ను భారీ తేడాతో ఓడించారు. ముఖ్యమంత్రితోపాటు మరో 13 మంది ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు దక్కాయి. కులసమీకరణాలు అన్నీ పక్కాగా చూసుకుని బీజేపీ మంత్రి పదవుల కేటాయింపు చేసింది. ఇందులో దళితులు, బ్రాహ్మణులు, జాట్ వర్గాల నుంచి ఇద్దరు చొప్పున ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు వచ్చాయి. ఓబీసీ నుంచి నలుగురికి కేబినెట్లో చోటు దక్కగా రాజ్పుత్, పంజాబీ, బనియా వర్గాల నుంచి ఒక్కొక్కరినీ మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేంద్రమంత్రి రావ్ ఇంద్రజీత్ కుమార్తె ఆర్తీ రావు కూడా సైనీ కేబినెట్లో మంత్రిగా ప్రమాణం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను పటాపంచలు చేస్తూ ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని విజయాన్ని దక్కించుకుంది. 90 మంది సభ్యులు ఉన్న హర్యానా అసెంబ్లీలో బీజేపీ నుంచి 48 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్ సింగ్ సైనీనే మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు అధిష్ఠానంతోపాటు స్థానిక నాయకత్వం మొగ్గు చూపడంతో సీఎం కుర్చీ సైనీకే దక్కింది. బుధవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష భేటీలో సైనీని ఎన్నుకున్నారు.

# నూతన, అత్యుత్తమ విధానాలతో పెట్టుబడిదారులకు ఆహ్వానం

చూసేందుకు ఎదురుచూస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా ప్రకటించారు. మరోవైపు రాష్ట్రాభివృద్ధి దిశగా ఏపీ సర్కార్ అత్యంత కీలకమైన అడుగులు వేసింది. ఎన్నడూ లేనివిధంగా ఒకేరోజు పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి కల్పన, పెట్టుబడుల ఆకర్షణకు దోహదపడేలా ప్రధానమైన ఆరు పాలసీలను ప్రకటించింది. ఎంత పెట్టుబడి పెట్టారనేది ముఖ్యం కాదని ఎన్ని ఉద్యోగాలు, ఎంత ఉపాధి కల్పించారనేదే ప్రాధాన్యంగా జాబ్ ఫస్ట్ అనే నినాదంతో ఈ కీలక పాలసీలను రూపొందించింది. ఏపీలో 2030 నాటికి ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయటమే లక్ష్యంగా వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ప్రెన్యూర్' (ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త) నినాదంతో ఎంఎస్ఎంఈలు, ఎంటర్ప్రెన్యూర్ల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చింది. బుధవారం జరిగిన మంత్రిమండలి సమావేశం ఈ పాలసీలను ఆమోదించింది. ఈ ఆరు పాలసీలు రాష్ట్ర, యువత భవిష్యత్తో పెనుమార్పులు తీసుకొస్తాయని ప్రభుత్వం పేర్కొంది. ఏపీ ప్రగతినే మార్చేస్తాయని వివరించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా ఈ పాలసీలను తీసుకొచ్చినట్లు వెల్లడించింది.

# 10 నెలలు, 25 సార్లు ఢిల్లీ పర్యటనలు, అయిననూ పోయిరావలె!

చీరలు అందనేలేదు, అవ్వాతాతలు అనుకున్న పెన్షన్ రాలేదు, తులం బంగారం జాడనే లేదు స్కూటీలు లేవు, కుట్టు మిషిన్లు లేవని విమర్శించారు.

**- ఇందిరమ్మ రాజ్యంలో ఇసుకాసురుల ఇష్టారాజ్యం.!**

ఇందిరమ్మ రాజ్యంలో ఇసుకాసురులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పాలన శాండ్ మాఫియాకు అభయ హస్తంగా మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏ మూలన చూసినా విచ్చలవిడిగా ఇసుక దందాలు కనిపిస్తున్నాయన్నారు. బడా ఛోటా తేడా లేదు మంత్రుల నుంచి మండలస్థాయి లీడర్ల వరకు ఇసుకను పిండి దండిగా ధనాన్ని దండుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులకు మామూళ్లు ఇచ్చి మచ్చిక చేసుకుంటుంటే ఇక అడ్డగోలు తవ్వకాలను అక్రమ రవాణాను అడ్డుకునేది ఎవరు? అని ప్రశ్నించారు. నదులను వాగులను వంకలను కొల్లగొట్టి ఖజానాకు చేరాల్సిన సొమ్మును కాంగ్రెస్ వాళ్లు తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నేతల అండదండలతో అనధికార తవ్వకాలతో యథేచ్ఛగా అడ్డూ అదుపూలేని ఇసుక దోపిడి సాగుతోందన్నారు.

# మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదు

అదే సమయంలో మూసీ సుందరీకరణకు, పరీవాహక ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధం ఏమిటో చెప్పాలని నిలదీశారు. మురికినీటి సమస్యకు పరిష్కారం చూపిస్తే ఇళ్లు కూల్చే పరిస్థితి రాదన్నారు. అయినా సమయానికి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి మూసీని అభివృద్ధి చేస్తుందా? అని మండిపడ్డారు.

# తెలంగాణ మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఫిక్స్

తెలంగాణలో హైడ్రా, మూసీ ప్రక్షాళన లాంటి అంశాలు చర్చనీయాంశంగా మారగా వీటితో పాటు ఎన్నికల్లో ఇచ్చిన పలు హామీల అమలుపై కూడా రాష్ట్రంలో చర్చనడుస్తోంది. దీంతో ఈ మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలపై చర్చించి ఫలవంతమైన నిర్ణయాలు తీసుకోనున్నారని ప్రజలు ఆశిస్తున్నారు. అయితే ఇటీవల తీవ్ర చర్చనీయాంశంగా మారిన హైడ్రా ఏర్పాటును హైకోర్టు సమర్థించటం, ఇప్పటికే హైడ్రాకు చట్టబద్ధత కల్పించటం లాంటి అంశాలతో పాటు మూసీ ప్రక్షాళన విషయంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశంపై ఈ భేటీలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు రానున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా కేబినెట్ చర్చించే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా అన్నదాతలంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసాపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించి కీలక నిర్ణయం వెలువరించనున్నారని తెలుస్తోంది. అయితే ఇప్పటికే రైతు భరోసా విధివిధానాలు రూపొందించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వివిధ వర్గాలతో చర్చలు జరిపిన కేబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా విధివిధానాలు ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై కేబినెట్లో చర్చించి రైతు భరోసా గైడ్ లైన్స్ విడుదల చేసి అన్నదాతలకు శుభవార్త అందించే అవకాశం ఉందని సమాచారం. అయితే త్వరలోనే రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే కాకుండా ఇదే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కూడా చేస్తామంటూ మంత్రులు ప్రకటిస్తున్న నేపథ్యంలో దీనిపై కూడా తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని కూడా సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ కేబినెట్ సమావేశం ప్రధాన్యత సంతరించుకుంది.

# ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలి

చేయాలని వైసీపీ నేతలకు సూచించారు. సమస్య ఉన్న చోట వైసీపీ నేతలు వెళ్లి ప్రజలకు అండగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ఇప్పుడు వాటిని అమలు చేయలేకపోతోందన్నారు జగన్. వైసీపీ హయాంలో క్యాలెండర్ ప్రకటించి పథకాలు అమలు చేసిన విషయం ప్రజలకు గుర్తే ఉంటుందన్నారు.

**- ప్రజల్లో ఉంటేనే గుర్తింపు రేటింగ్**

ప్రజలకు అండగా ఉన్న వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు జగన్. ప్రతి విషయంపై రిపోర్టులు ఉంటాయన్న జగన్ వాటి ఆధారంగానే నేతలకు రేటింగ్ ఉంటుందన్నారు. కష్టపడి పని చేసే వాళ్లకు కచ్చితంగా మంచి భవిష్యత్ ఇస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ వ్యవస్థీకృతంగా ఫైట్ చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ఒకటిగా ఉంటేనే పార్టీ బలోపేతంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.

**- మరో ఆరు నెలలకు మొత్తం మారిపోవాలి**

మరో ఆరునెలల్లో సమావేశం ఉంటుందని కచ్చితంగా అప్పటికి గ్రామస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉండేలా చూడాలన్నారు జగన్. పార్టీకి గ్రామస్థాయి కమిటీలతోపాటు అనుబంధ విభాగాలకి కూడా గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏదో కమిటీలు ఏర్పాటు చేసి వదిలేయకుండా వాటి పని తీరును మోనిటరింగ్ చేయాలన్నారు. అప్పుడే పెట్టిన లక్ష్యం నెరవేరుతుందని చెప్పుకొచ్చారు. అలాంటి పార్టీయే నెంబర్ వన్గా ఉంటుదన్నారు.

**- విశ్వసనీయతే అధికారంలోకి తెస్తుంది**

వైసీపీకి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టమైన నాయకత్వం ఉందన్న జగన్... వాటిని సరైన విధంగా నడిపించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని సూచించారు. అప్పుడే పార్టీ ఇచ్చే పిలుపుతో కేడర్లో కదలిక వస్తుందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు. మళ్లీ తమను అధికారంలోకి తీసుకొచ్చేది విశ్వసనీయతే అన్నారు జగన్. వైసీపీ ఇచ్చిన పథకాలు చేసిన పనులు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని వివరించారు. ప్రతి వైసీపీ కార్యకర్త కూడా ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలడని టీడీపీ కూటమి కార్యకర్తలు చేయగలరా అని ప్రశ్నించారు. అధికారంలోకి ఉన్నప్పుడు అమలు చేసిన పథకాలే వైసీపీకి శ్రీరామ రక్ష అని చెప్పుకొచ్చారు.

**- సోషలైజ్ అవ్వండి**

సోషల్ మీడియా కాలంలో యుద్ధం చేయాల్సింది ఒక్క చంద్రబాబుతోనే కాదని చెడిపోయిన వ్యవస్థలతో అని విమర్శలు చేశారు జగన్. పత్రికలతోపాటు సోషల్మీడియాతో యుద్ధం చేయాలన్నారు. వాటికన్నా బలంగా తయారు కావాలని సూచించారు. పార్టీ కమిటీలన్నీ సోషల్ మీడియాకు అనసంధానం కావాలన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ కావాలని నేతలకు సూచించారు. ఎవరి సోషల్ మీడియా పేజ్ వాళ్లే రన్ చేసుకునేలా ఉండాలన్నారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ మెసేజ్ గ్రామస్థాయికి వెళ్లాలని హితవు పలికారు. ఇలా ప్రతి అంశంపై దృష్టిపెట్టి దేశంలో అత్యంత బలమైన పార్టీగా వైఎస్సార్సీపీ తయారు కావాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

విడుదల చేస్తారా.? అంటూ కేటీఆర్కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే డీఎస్సీ, వైద్యారోగ్య శాఖలో ఉద్యోగాలు, గ్రూప్స్, పోలీస్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేసి మిగులు రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- అభ్యర్థులకు అండగా ఉంటామన్న కేటీఆర్**

అటు, తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తోనూ గ్రూప్ – 1 అభ్యర్థులు భేటీ అయ్యారు. జీవో నెంబర్ 29 ఎత్తివేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మెయిన్స్ వాయిదా వేసేలా చూడాలని కేటీఆర్కు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కేటీఆర్ అభ్యర్థులకు తప్పకుండా సహకరిస్తామని ఒకవేళ సుప్రీంకోర్టుకు వెళ్తే పార్టీ తరఫున అండగా ఉంటామని స్పష్టం చేశారు. కాగా, గ్రూప్ 1 మెయిన్స్ రీషెడ్యూల్ చేయాలని అభ్యర్థులు గత కొద్ది రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం సాయంత్రం వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. గ్రూప్ – 1 ప్రిలిమ్స్ పరీక్షపై దాదాపు 33 కేసులు వచ్చాయని వాటన్నింటినీ పరిష్కరించిన తర్వాతే మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులంతా ఒక్కసారిగా దూసుకురావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. సమాచారం అందుకున్న పోలీసులు అభ్యర్థులను అరెస్ట్ చేసి వివిధ స్టేషన్లకు తరలించారు.

**- మెయిన్స్ నిర్వహణపై సీఎస్ సమీక్ష**

అయితే, ఈ వివాదం కొనసాగుతుండగానే ఈ నెల 21 నుంచి షెడ్యూల్ ప్రకారం మెయిన్స్ నిర్వహణకు సన్నద్ధమవుతోంది. ఈ నెల 14న టీజీపీఎస్సీ హాల్ టికెట్లను విడుదల చేసింది. ఈ క్రమంలోనే గ్రూప్ – 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.

# లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం

ఘటనలో ప్రయాణికులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని రైల్వే అధికారులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3.55 గంటలకు జరిగిన ఈ రైలు ప్రమదానికి కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు చెప్పారు. పవర్ కార్, ఇంజిన్ తోపాటు ఎనిమిది కోచ్లు పట్టాలు తప్పాయని తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రైల్వే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ రైలు ప్రమాద ఘటనతో లుమ్డింగ్ – బాదర్పూర్ సింగిల్ లైన్ హిల్ సెక్షన్ లో రైళ్ల రాకపోకలు నిలిపివేసినట్లు రైలు అధికారులు తెలిపారు. ఇటీవల వరుసగా రైలు ప్రమాదాలు చోటు చేసుకోవడం పట్ల ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, పలు రైలు మార్గాల్లో కొందరు దుండగులు రైలు పట్టాలపై పెద్ద బండ రాళ్లు, ఇనుపరాడ్లు, సిలిండర్లు పెట్టి పెను ప్రమాదాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తుండటం గమనార్హం. ఈ ఘటనలపై కేంద్రం, రైల్వే శాఖ సీరియస్గా తీసుకున్నాయి. కొన్ని ఘటనల్లో నిందితులను అరెస్ట్ చేశాయి. మరోవైపు, ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైళ్లపై కొందరు దుండగులు తరచూ రాళ్ల దాడులకు పాల్పడుతుండటం గమనార్హం.

# వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

**సిద్దిపేట** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషుల బోధనలను ద్వారా మహర్షి వాల్మీకి మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమన్నారు.

# ఫెమినా మిస్ ఇండియా 2024గా నిఖితా పోర్వాల్

ఇండియాగా నిలిచిన నందిని గుప్తా నిఖితా పోర్వాల్కు మిస్ ఇండియా కిరీటాన్ని అందించారు. ముంబైలో జరిగిన 60వ ఫెమీనా మిస్ ఇండియా పోటీల్లో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన యువతులు పాల్గొన్నారు. ఈ మిస్ ఇండియా పోటీల్లో తమ అందాలతోనే కాకుండా ప్రతిభతోనూ వారు జడ్జిల నుంచి అభినందనలు అందుకున్నారు. ఇక ఫైనల్ రౌండ్లో అదరగొట్టిన నిఖితా పోర్వాల్ మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్నారు. ఇక మిస్ ఇండియా టైటిల్ గెలిచిన తర్వాత మధ్యప్రదేశ్లోని ఉజ్జయినికి చెందిన నిఖితా పోర్వాల్ తన ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా వ్యక్తం చేశారు. మిస్ ఇండియా టైటిల్ గెలిచిన తర్వాత తాను పొందిన ఆనందాన్ని మాటల్లో వర్ణించలేనని పేర్కొన్నారు. ఇప్పటికీ తనకు మిస్ ఇండియా కిరీటం వచ్చిందంటే నమ్మలేకపోతున్నానని తెలిపారు. తన తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసి తనకు గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. తన ప్రయాణం ఇప్పుడే మొదలైందని ఇంకా సాధించాల్సిన విజయాలు చాలా ఉన్నాయని నిఖితా పోర్వాల్ వెల్లడించారు. ఈ మిస్ ఇండియా 2024 మొదటి రన్నరప్గా దాద్రా నగర్ హవేలీకి చెందిన రేఖా పాండే నిలవగా, రెండో రన్నరప్గా గుజరాత్కు చెందిన ఆయుషీ దోలకియా ఉన్నారు.

**- నిఖితా పోర్వాల్ ఎవరు?**

మధ్యప్రదేశ్లోని ఉజ్జయినికి చెందిన నిఖితా పోర్వాల్ స్థానికంగా ఉన్న కార్మెల్ కాన్వెంట్ సీనియర్ సెకండరీ స్కూల్లో చదువుకున్నారు. ప్రస్తుతం బరోడాలోని మహారాజా షాయాజీరావు యూనివర్సిటీలో చదువుతున్నారు. 18 ఏళ్లకే నిఖితా పోర్వాల్కు టీవీ యాంకర్గా అవకాశం వచ్చింది. ఆ తర్వాత మోడలింగ్లోకి అడుగుపెట్టగా చిన్న చిన్న సినిమాల్లో నటించడం కూడా ప్రారంభించారు. ఆమె నటించిన ఓ చిత్రాన్ని అంతర్జాతీయ ఉత్సవాల్లో కూడా ప్రదర్శించడం గమనార్హం. అయితే ఆ చిత్రం మాత్రం ఇంకా మన దేశంలో విడుదల కాలేదు. త్వరలోనే ఆ చిత్రం విడుదల కానున్నట్లు తెలుస్తోంది. థియేటర్ ఆర్టిస్ట్ అయిన నిఖితా పోర్వాల్ 60కి పైగా నాటకాల్లో నటించారు. కథలు చెప్పడం, నాటకాలు రాయడం ఆమెకు ఎంతో ఇష్టం. “కృష్ణ లీల” అనే 250 పేజీల నాటకాన్ని ఆమె రాశారు.

# శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ సర్కిల్లో గల భవానీ నగర్ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 25 వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో పాటు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యేకి వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌసుద్దీన్, అంబటి శ్రీనివాస్, రాజు, వేణు, యాదగిరి, రాము, విష్ణు, అరుణ్, జైరాజ్, వినోద్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ ముఖ్యమంత్రి వర్యా విద్యార్థుల సమస్యలు పట్టవా...?

**- పెండింగ్ లో ఉన్న 7700 కోట్ల బోధన ఫీజులు, ఉపకారవేతనాల బకాయిలను సత్వరమే విడుదల చేయాలి**

**- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన ధర్నా**

**- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఓ ముఖ్యమంత్రి వర్యా విద్యార్థుల సమస్యలు పట్టవా మీకు అంటూ విద్యార్థులు నినాదించారు, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 7700కోట్ల ఇంటర్మీడియట్,డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ,బీఈడీ తదితర కోర్సుల విద్యార్థుల బోధన మరియు ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసిఐఎల్ లోని జిహెచ్ఎంసి కార్యాలయ కూడలి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అదే ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా రంగాన్ని అభివృద్ధి పరచి, మేధో సంపత్తిని పెంచాల్సిన పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిస్కార దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖ మంత్రి గా ఉండి కూడా ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్నారే తప్ప, విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు. గత మూడు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని వారు అన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-24 విద్యాసంవత్సరం నాటికే రూ.7700 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం, సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా, ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల ప్రచారంలో నేతలు బోధన ఫీజుల బకాయిలను విడుదల చేస్తామని విద్యార్థుల పక్షాన ఉంటామని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని ప్రస్తుతం విస్మరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖ మంత్రి గా ఉండి కూడా విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలల్లో 6లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక లక్షా 20వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలల్లను భయ భ్రాంతులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో వందలాది ప్రైవేట్ కళాశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధానంగా అధ్యాపకుల జీతభత్యాలు, కళాశాలల నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యా రంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలల నిర్వహణ చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా ఉన్నాయని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి బాబు, శేఖర్, కార్యవర్గ సభ్యులు మహేష్,సోహైల్, అజీమ్ పాషా,ఆర్తి, అస్మా, దేవి, సంధ్య,నీలిమ, మధురిమ, కీర్తన, నయన, స్వాతి,మంజులత లతో పాటు 400మంది బాధిత విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో అవసరమైన పరికరాల ప్రతిపాదనలు రూపొందించాలి..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ చర్యలు**




మంథని ( ప్రశ్న న్యూస్) జిల్లాలోని ఆసుపత్రులలో కల్పించాల్సిన సౌకర్యాలు అవసరమైన వసతులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులలో అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించాలని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,సబ్ సెంటర్లు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరైన 18 ఆరోగ్య సబ్ సెంటర్ల నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పి.హెచ్.సి లు, సబ్ సెంటర్ల పరిధిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, సామాగ్రి, మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేసి నివేదికను సమర్పించాలని, అవసరమైన నిధులను కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. మన జిల్లాలో ఉన్న 18 పి.హెచ్.సి లకు గాను ఇప్పటి వరకు 8 పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందాయని, మిగిలిన పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా 3 ఆరోగ్య సబ్ సెంటర్ల ఉన్న ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ మరో 25 ఆరోగ్య సబ్ సెంటర్లకు వచ్చేలా చూడాలని, దీనికి పాటించాల్సిన అంశాలు, అవసరమైన సామాగ్రి, కల్పించాల్సిన మౌలిక సదుపాయాల పై సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ఉన్న సామాగ్రి,ఏక్కడ అవసరమైన వైద్య పరికరాల పై కూడా నివేదిక తయారు చేయాలని, క్రమ పద్ధతిలో మంజూరు చేసి అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో పడకేసిన పారిశుద్యం

**విష జ్వరాలతో మంచం పట్టిన నాగారం ఎస్సీ కాలనీ వాసులు**



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని మండల పరిధిలోని నాగారం గ్రామపంచాయతీలో గత 5 సంవత్సరాలుగా నిచ్చెన విరిగింది అనే సాకుతో నీళ్ల ట్యాంకుకు క్లోరినేషన్ చేయని పంచాయతీ అధికారులు మంథని మండలం నాగారం గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో శిథిలవస్థకు దగ్గరగా ఉన్న నీళ్ల ట్యాంకు పై ఎలాంటి పరిశుభ్రత చర్యలు పాటించకుండా బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినిషన్ చేయకుండా ప్రజల ప్రాణాలతో పంచాయతీ అధికారులు చెలగాటమాడుతున్నారు ఇట్టి విషయం పైన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ స్పందించి నీళ్ల ట్యాంకు కు అనుకొని ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించి మంచి నీళ్ల ట్యాంక్ కు నిచ్చెన ఏర్పాటు చేసి మంచి నీళ్ల ట్యాంకును శుభ్రం చేసి క్లోరినేషన్ చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నాగారం లోని ఎస్సీ కాలనినీ విష జ్వరాల బారి నుండి కాపాడవలసిందిగా గ్రామ ప్రజలు కలెక్టర్ను కోరుతున్నారు.

# నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు పి. ఆర్. టి యు.టీ.ఎస్ అవగాహనా కార్యక్రమం



మంథని ( ప్రశ్న న్యూస్) 2024 డీఎస్సీ ద్వారా నూతనంగా నియామకమై మంథని మండలంలో ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పిఆర్టియు టీఎస్ మంథని శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఎంప్లాయ్ ఐడి ప్రాన్ కూడా ఉద్యోగ వృత్తి సంబంధమైన అంశాలను వారికి వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ మాట్లాడుతూ పవిత్రమైన బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలోకి నూతనంగా ప్రవేశించిన ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో వృత్తిని నిర్వహించాలని అవినీతి మకిలి అంటని ఎలాంటి కల్మషం లేని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను చేపడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానం చేసారు ...ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంతుల కుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్రం రమేష్, కార్యదర్శి ఏగోళపు శ్రీకాంత్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎగ్గడి సురేష్, తదితరులు పాల్గొన్నారు

# శివ్వంపేట మండలం ఉసిరికపల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, రాజి రెడ్డి, మదన్ రెడ్డి,**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) శివంపేట మండలం ఉసిరిక పల్లి గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదంలో పాంబండ (భీమ్లా, జెగ్యా, తాళ్లపల్లి) తండాలకు చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారం. ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడుగురి మృతదేహాలు వుండగా ఆసుపత్రిని సందర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, రాష్ట్ర నాయకులు కరుణాకర్ రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నవీన్ గుప్త, వెంకట్రామిరెడ్డి, ప్రముఖ సంఘ సేవా అవార్డు గ్రహీత గంగాధర్, మల్లేష్ యాదవ్, నరసింహ చారి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వాల్మీకి జయంతి, కొమరం భీం వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కలెక్టర్ గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతి చిత్రపటాలకు పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి జయంతిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని.. దాని ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారని. మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన జ్ఞాన ఘని.. మహర్షి వాల్మీకిలి కలెక్టర్? పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూఅనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణమని..అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలనుసునాయాసంగాసాధించగలుగుతామన్నారు .అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వర్ధంతి వేడుకలలో నిర్వహించారు. ఆదివాసి ఆత్మగౌరవానికి ప్రతీక కొమరం భీమ్ అని జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమ భూమిలో తమదే అధికారం అని (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, గిరిజన సంక్షేమ అధికారి, సంబంధిత నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమైక్య రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అవినీతి కేసీఆర్ ప్రభుత్వం చేసింది

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




కూకట్ పల్లి, (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తొమ్మిది నెలల కాలంలో రూ.80 వేల కోట్లు అప్పులు చేసారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ 9 నెలల్లోనే రూ.80 వేల కోట్ల అప్పులు చేసి, ఈ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి మీద రూ. 2 లక్షల అప్పుకు కారణం కేసీఆర్ పాలన కాదా అని సూటిగా సత్యం శ్రీరంగం ప్రశ్నించారు. ముఖ్యమంత్రిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు దొంగే దొంగ దొంగని అరిచినట్లుందన్నారు. పదేళ్లు ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. సమైక్య రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అవినీతి కేసీఆర్ ప్రభుత్వం చేసిందని, పదేళ్ల క్రితం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయినపుడు మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని రూ. 7వేల లక్షల కోట్ల పై చిలుకు అప్పులు చేసి ఈరోజు ప్రతి వ్యక్తి మీద రూ.2లక్షల అప్పుకు కారణం మీరు కాదా అన్నారు. మా ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక రూ. 69 వేల కోట్లు అప్పు అయితే దాంట్లో యాభై వేల కోట్లు దాదాపుగా మీ గత ప్రభుత్వ అప్పుల వడ్డీలు కట్టేందుకే సరిపోయిందని, అందులో రూ.20 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామని, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసింది మీ కళ్ళకు కనపడుతుంటే అసలు మీరు మాటలు అనడానికి మీకు నోరెలా వచ్చిందని అన్నారు. హైదరాబాద్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లుగా నటిస్తూ అనేక అక్రమాలకు తెరలేపి అక్రమ జీవోలతో బిల్డర్స్ కు ఎక్కువ ఎస్ఎఫ్టీ కి ఇచ్చి అక్రమాలకు పాల్పడిందని, మూసి ప్రక్షాళన మొదలు పెట్టింది మీరు కాదా కేటీఆర్ ను ప్రశ్నించారు. అప్పుకు కాదు ఏది అనర్హం అన్నట్లుగా ప్రతి దాని మీద అప్పుల కుప్పగా ఈ రాష్ట్రాన్ని తాయారుచేశారని, మీరు చేసిన పాపాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కడిగే ప్రయత్నం చేస్తుంటే ప్రశ్నించే నైతిక హక్కు మీకు ఎక్కడిదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రపంచంలోనే వాల్మీకి మహర్షి శ్రీరాముడి స్ఫూర్తితోనే పరిపాలన

**- ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ నేతలు**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) శ్రీ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరిసతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ,వాల్మీకి సోదరులకు వాల్మీకి మహర్షి జయంతి తెలుపుతూ ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించారని, మనం ఏదో సందర్భంలో రామాయణం గురించి ఆ సీతారాముల గురించి ప్రపంచానికి తెలియజేశారు. అలాంటి మహర్షి జయంతిని ఒక పండగ వాతావరణం నెల కొంటుం దన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని అనుగ్రహం ఉన్నప్పుడే మనం ఏ పని చేసినా ఆ పనిలో విజయం కలుగుతుందని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో పండగ వాతావరణం నెలకొందని, వాల్మీకి జయంతి వేడుకలు పండగ వాతావరణం వాల్మీకి మహర్షికి పూజించుకుని జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, వాల్మీకి మహర్షి ఆశీస్సులతో ఉండాలని శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, పొడుగు అప్పారావు, వాల్మీకి అసోసియేషన్ సభ్యులు ఇంకా నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్లు

**- వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు..?**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్లతో వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వేదికగా మహిళల విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఫెక్ ఐడి లతో ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్, అకౌంట్ లు క్రియేట్ చేసి,లేదా మహిళల సోషల్ మీడియా అకౌంట్స్ ని హ్యాక్ చేసి అసభ్యకర వీడియోలు, ఫోటోస్ పంపుతూ మహిళలు, విద్యార్థినుల వేధింపులు గురి అవుతున్న పిర్యాదులు ఎక్కవ వస్తున్నాయని, అలాంటి వేధింపులకు పాల్పడే పోకిరిల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, సోషల్ మీడియా వేదికగా ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యంకర ఫొటోలు, వీడియోలు పంపిన, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి స్సమస్యలపై జిల్లా పోలీస్ నిఘా ఉంటుందని ఇలాంటి సమస్యలపై మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా జిల్లా షీ టీమ్ కి పిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి లేదా వారి అకౌంట్ హ్యాక్ చేసి వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురు పోకిరీలపై కేసు నమోదు చేయడం జరిగిందని,సోషల్ మీడియా వేదికగా కానీ,పని చేసే ప్రదేశాల్లో కానీ, పాఠశాలలో, కళాశాలల్లో మహిళలను , విద్యార్ధినులకు వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, మహిళలు విద్యార్థినులు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, లేదా షీ టీం నెంబర్ 87126 56425 కి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

# జగన్.. రూ.12.85 కోట్లు స్వాహా చేశారు



**అమరావతి :** జగన్ రూ.12.85 కోట్లు స్వాహా చేశారు నారా లోకేశ్ తాడేపల్లి ప్యాలెస్ ఇనుప కంచెకు ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించిన ఉత్తర్వులను మంత్రి నారా లోకేశ్ బయటపెట్టారు. రూ.12.85 కోట్లు జగన్ స్వాహా చేశారంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వ్యక్తిగత ప్రయోజనం కోసం ప్రజల సొమ్మును దోచుకున్నారని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ 30 అడుగుల ఇనుప కంచెను నిర్మించారని, ఖర్చు పెట్టిన టన్నుల కొద్దీ ప్రజా ధనానికి లెక్కలు చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు.

# కడప మున్సిపల్ కమిషనర్‌గా భాద్యతలు స్వీకరించిన మనోజ్ రెడ్డి

**బద్వేలు** కడప మున్సిపల్ కమిషనర్ గా మనోజ్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కడప అభివృద్ధి చేయడానికి కృషి..డ్రైనేజ్ వ్యవస్థ పై అధికారులతో సమిక్ష చేసి మెరుగైన డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు వర్షాలు వచ్చినప్పుడు నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటాము. మంచి నీటి సరఫరా కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం..ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాను..నీటి కొరత రాకుండా ఏమి చేయాలనే విషయంపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాముకార్పొరేషన్ లో ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యలు తీసుకుంటాం..ఆక్రమణలు జరిగి ఉంటే అధికారులతో రివ్యూ చేసి భూములను వెనక్కి తీసుకుంటామమని అన్నారు.

# కడప ఇంచార్జ్ కలెక్టర్‌గా అదితి సింగ్



**బద్వేలు** కడప ఇంచార్జ్ కలెక్టర్ గా అదితి సింగ్ నియమితులయ్యారు. కడప కలెక్టర్ లోతేటి శివశంకర్ తెలంగాణ కేడర్ కు కేటాయించడంతో అయన తెలంగాణ సెక్రటేరియట్ లో రిపోర్ట్ చేసుకున్నారు. దాంతో కడప ఇంచార్జ్ కలెక్టర్ గా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ కు బాధ్యతలు అప్పగించారు.

# పిడుగుపాటుకు కౌలు రౌతు దుర్మరణం



**ఎల్లారెడ్డిపేట** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం బండ లింగం పల్లి లో విషాదం జరిగింది. పొలం వద్ద పాడి గేదె పాలు పితికి ఇంటికి వచ్చే క్రమంలో కామిడి నరసింహా రెడ్డి అనే రైతు పై పిడుగు పడింది. దాంతో అయన అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. మృతుడు ఎల్లారెడ్డి పేట మండలంలోని ఓ రాజకీయ పార్టీ నాయకుడి కి చెందిన వ్యవసాయ పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని పోలీసులు తరలించారు. మృతుడికి భార్య,కుమారుడు ఉన్నారు.

# మొసళ్ల రవాణ లారీ బోల్తా

**నిర్మల్** నిర్మల్ జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మామడ మండలం మొండిగుట్ట గ్రామ సమీపంలో 44 జాతీయ రహదారిపై మొసళ్లతో వెళ్తున్న లారీ బోల్తా పడింది.

ఈ లారీ బీహార్ జిల్లా పాట్నాలోని సంజయ్ గాంధీ బయోలాజికల్ పార్క్ నుండి, కర్ణాటక రాజధాని బెంగళూరులోని బానర గట్స్ బయోలాజికల్ పార్కుకు ఎనిమిది మొసళ్ళలతో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంతో రెండు మొసళ్ల బయటకు రావడంతో వాటిని అధికారులు బంధించారు.

# గులాబీకి రాంగ్ ఫైర్....

## - కౌంటర్లకు ప్రతి కౌంటర్లతో డైలమా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్‌కు అన్ని బ్యాక్ ఫైర్ అవుతున్నాయి. ఏ అంశంతో ముందుకు వెళ్లామనుకున్న సక్సెస్ కావడం లేదనే అభిప్రాయం పార్టీ నేతల్లో ఉంది. అమృత్ స్కీంలో స్కాం ఆరోపణలు.. మూసీ లూటిఫికేషన్ కామెంట్.. హైడ్రా విషయంలో ఆర్డినెన్స్‌తో బ్రేక్.. ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌లోనూ చేసిన వ్యాఖ్యలన్నీ రివర్స్ అవుతున్నాయి. అన్నీ గత ప్రభుత్వ నిర్ణయాలేనని ప్రస్తుత సర్కారు క్లారిటీ ఇవ్వడంతో పాటు సీఎం వేదికలపై స్పష్టంగా చెబుతుండటంతో కక్కలేక మింగలేని పరిస్థితి బీఆర్ఎస్‌కు నెలకొంప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. ప్రస్తుతం చేసే పనులన్నీ ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా చేస్తున్నారని పార్టీ వర్కింగ్ కేటీఆర్ తన విమర్శలతో స్పీడ్ పెంచారు. కానీ ఆయన వ్యూహాలన్నీ బెడిసి కొడుతున్నాయి. ప్రతి అంశం ఫెయిల్ అవుతోందని పార్టీలోనే చర్చకు దారితీసింది. అమృత్ స్కీం టెండర్లలో అవినీతి జరిందని.. ఏకంగా రూ.8,888 కోట్ల స్కాం జరిగిందంటూ కేటీఆర్ ఆరోపించారు. అందులో సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది అయిన సృజన్‌రెడ్డికి సంబంధించిన కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్లు కట్టబెడ్డారంటూ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సృజన్‌రెడ్డి స్పందించి కేటీఆర్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ నోటీసులో తెలిపారు. తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.ప్రతిసారి తనపై ఆరోపణలు చేసే ప్రత్యర్థి పార్టీల లీడర్లకు లీగల్ నోటీసులు పంపే కేటీఆర్‌కు.. సృజన్‌రెడ్డి లీగల్ నోటీసులు పంపించడం ఇప్పుడు పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కూడా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అమృత్ టెండర్లపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని అభిప్రాయపడ్డారు. సృజన్‌రెడ్డి అనే వ్యక్తి రేవంత్‌రెడ్డికి సొంత బావమరిది కాదని.. తనకు అల్లుడు అవుతారని చెప్పుకొచ్చారు. సృజన్‌రెడ్డికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.మూసీ ప్రక్షాళనపై కేటీఆర్ తీవ్రవిమర్శలు చేశారు. హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట అని మండిపడ్డారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమిషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు.. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట... ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే అని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు. మూడ్రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇండ్లు కోల్పోతున్నవారికి 'డబుల్' ఇండ్లు, రూ.25 వేలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య కల్పిస్తామనే భరోసా ఇచ్చారు. 2017లో బీఆర్ఎస్ మూసీ సుందరీకరణకు రూపకల్పన చేసిందని దానినే కొనసాగిస్తున్నామని సీఎం వెల్లడించారు. దీంతో బీఆర్ఎస్ ఒక్కసారిగా డైలమాలో పడింది.హైడ్రా విషయంలోనూ బీఆర్ఎస్‌కు బ్యాక్ ఫైర్ అయింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న ఇండ్లను కూల్చివేతకు శ్రీకారం చుట్టింది. అయితే దీనిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. 'మేము నిర్మిస్తే - మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం - మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి - లక్షల కూల్చివేతలు మీవి' అని మండిపడ్డారు. హైడ్రా పేరుతో బుల్డోజర్ రాజ్యం నడుపుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అయితే దీనిపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. అధికారాలు సైతం కల్పించింది. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు కలగకుండా హైదరాబాద్ నగర పరిధిలో నీటి వనరులు, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలను కాపాడే ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. హైడ్రాకు ప్రత్యేక అధికారాలతో పాటు సిబ్బందిని కూడా పెద్ద ఎత్తున నియమించడంతో అక్రమ నిర్మాణాలపై మరింత దూకుడును పెంచనుంది. దీంతో కేటీఆర్ ఒకటి తలిస్తే.. మరొకటి అయింది.ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌ను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌ను నిర్మించొద్దని పర్యావరణవేత్తలతో కలిసి పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు. దాదాపు 2,900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికి వేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని తెలంగాణలో ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపటమేమిటనీ ప్రశ్నించారుఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. దీనికి సీఎం ఘాటుగా స్పందించారు. 2017లోనే నేవీ రాడర్ స్టేషన్‌కు భూ బదలాయింపు జరిగిందని, అప్పుడు అంగీకరించి ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని.. వివాదాలకు తెరలేపేవారు దేశ రక్షణ, భద్రతపై ఆలోచించాలని సూచించారు. దేశ భద్రతకు ముప్పు ఏర్పడే పరిస్థితుల నుంచి కాపాడటానికి ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టును వివాదాస్పదం చేయడం సరికాదని సూచించారు. కేటీఆర్.. ప్రభుత్వాన్ని ఇరుకునబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలన్నీ తుస్ మంటున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఏదీ కలిసి రావడం లేదని, పార్టీ పటిష్టం ఎలా అనేదానిపైనా అధిష్టానం మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. ప్రజల్లోకి ఏ

## ఫుల్ ఫైట్‌కు రెడీ అవుతున్న ప్రతిపక్షాలు

**హైదరాబాద్ :** అధికార కాంగ్రెస్‌పై పవర్ ఫుల్ ఫైట్‌కి సిద్ధమవుతున్నాయి ప్రతిపక్షాలు.. పక్కా ప్లాన్‌తో ప్రజాల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యాయి. ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీరును ఎండగడుతూ నవంబర్‌లో ఉద్యమానికి కాషాయం పార్టీ సై అంటుంటే.. కాంగ్రెస్ వన్ ఇయర్ పాలనపై పోరాడుతామంటూ డిసెంబర్‌ను ఫిక్స్ చేసుకుంది బీఆర్ఎస్. మరోవైపు ఎవరెలా వచ్చినా ఏం చేయలేరంటోంది అధికార కాంగ్రెస్. దీంతో తెలంగాణ పాలిటిక్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా మారాయి.రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ నుంచి ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని క్లారిటీ ఇచ్చారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఒక్క ఇళ్లు కట్టలేదు. పేదలకు ఒక్క ఇళ్లు పంచలేదు? గ్యారంటీలు రోడ్డున పడ్డాయన్నారు. హామీల పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన ప్రతి హామీపైనా ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.ఇక డిసెంబర్‌తో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతుంది. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసింది?? ఎన్ని గ్యారంటీలు అమలు చేసింది?? ఎన్ని హామీలు నెరవేర్చింది?? అంటూ బీఆర్ఎస్ సైతం ప్రభుత్వంపై ఫైట్‌కి సిద్ధమవుతోంది. డిసెంబర్‌లోనే గులాబీ దళపతి రంగంలోకి దిగుతారన్న ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది.రాష్ట్రంలో రాజకీయం రగులుతున్నా బయటకు రాలేదు కేసీఆర్. ఓవైపు రుణమాఫీ పాలిటిక్స్? మరోవైపు హైడ్రా మంటలు.. ఇంకోవైపు మూసీ ప్రక్షాళనపై రాజకీయం ఓ రేంజ్‌లో నడుస్తున్నా?కేసీఆర్ బయటకు రావడం లేదు. ప్రభుత్వం వైఫల్యాలపై ఎలా ముందుకెళ్లాలో కూడా కేడర్‌కు దిశానిర్దేశం చేయలేదు. అంతేకాదు ఆ మధ్య తెలంగాణలో భారీ వరదలు ముంచెత్తిన సమయంలోనూ కేసీఆర్ జనం మధ్యకు రాలేదు. కౌశిక్‌రెడ్డి ఇష్యూ జరిగినా కేసీఆర్ మౌనం వీడలేదు. ఈవన్నీ అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావే మాట్లాడుతున్నారు. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు జనంలోనే ఉంటున్నారు. కేసీఆర్ మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ప్రెస్‌నోట్లు కూడా ఇవ్వలేదు. దీంతో కేసీఆర్ ఎందుకు ప్రజల్లోకి రావట్లేదని రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అయితే ఇదే అంశాన్ని క్యాష్ చేసుకుంటోంది అధికార కాంగ్రెస్ పార్టీ. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం కావడంపై మంత్రులు విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో అధికార పార్టీ విమర్శలకు అదే స్థాయిలో కౌంటర్ ఇస్తూ వస్తోంది బీఆర్ఎస్. కేసీఆర్‌కి ఎప్పుడు ప్రజల్లోకి రావాలో తెలుసంటున్నారు గులాబీ నేతలు.ఇక ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయంటున్నారు కొందరు బీఆర్ఎస్ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇచ్చే ఆలోచనలో గులాబీ బాస్ ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన మేలేంటో..నష్టమేంటో ప్రజలకే అర్థం అవుతుందని కేసీఆర్ భావిస్తున్నారట. ఏడాది సమయం ఇచ్చి? ఇప్పుడు విమర్శించినా ప్రజలు రిసీవ్ చేసుకునే పరిస్థితి ఉండదని.. ఆలోపే ప్రభుత్వాన్ని టార్గెట్ చేయొద్దని గులాబీ బాస్ అనుకుంటున్నారట. మరి కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తైన తర్వాతైనా గులాబీ దళపతి ఫీల్డ్‌లోకి దిగుతారా..? లేదా అన్నది చర్చనీయాంశమైంది.మొత్తంగా? అటు బీజేపీ ఇటు బీఆర్ఎస్ రెండు పార్టీలు పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు డిసైడ్ అయ్యాయి. ఇలా ఇయర్ ఎండ్ పాలిటిక్స్ ఇంకెంత ఆసక్తికరంగా మారుతాయో చూడాలి మరి..

## 2025 ఎన్నికల నామ సంవత్సరమే...

**హైదరాబాద్ :** గ్రామాల్లో పాలన పడకేసి పది నెలలు తొమ్మిది నెలలు కావొస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరిగాయి. కొత్త పంచాయతీల పాలకవర్గాలన్నీ అదే ఏడాది ఫిబ్రవరిలో కొలువు దీరాయి. ఈ ఏడాది ఫిబవరిలో గ్రామ పంచాయతీల పాలక వర్గాలు పదవుల నుంచి దిగిపోగా పంచాయతీల బాగోగులు పట్టించుకునేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు.పాత పాలక వర్గాల పదవీ కాలం పూర్తయ్యాక ఎన్నికలు నిర్వహించాల్సిన స్థానే వివిధ కారణాలతో ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చింది. ఈ కారణంగానే గ్రామాలను స్పెషల్ అధికారుల చేతిలో పెట్టింది. వాస్తవానికి ఈ పాటికే ఎన్నికలు జరుగుతాయని అంతా భావించారు, రిజర్వేషన్ల ఖరారు విషయంలో నెలకొన్న సందిగ్ధం వల్ల విషయం కొలిక్కి రావడం లేదు.రిజర్వేషన్లు ఖరారు చేయాలంటే కుల గణన పూర్తి కావాల్సి ఉంది. కులాల జనాభా లెక్కలు తేలితే కానీ రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల నిర్వహణపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం కనిపించడం లేదు. దీంతో ఈ ఏడాది మరో రెండున్నర నెలలే మిగిలి ఉన్న నేపథ్యంలో ఇక, ఈ ఏడాది స్థానిక సమరం లేనట్లేనన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.కులాల వారీ జనాభా లెక్క తేల్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శాసనసభ ఎన్నికల సయమంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల ప్రధాన హామీల్లో కుల గణన ఒకటి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి పది నెలలు గడిచిపోయింది. కేవలం మరో రెండు నెలల్లోపు సమయంలోనే ఏడాది పాలనను పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో కుల గణన, ఆర్థిక, సామాజిక, రాజకీయ సర్వే కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో 13ను విడుదల చేసింది.ఈ జీవో ప్రకారం సర్వే పూర్తి చేయడానికి రెండు నెలల గడువు విధించింది. ఫలితంగా స్థానిక సంస్థల అయిన గ్రామ పంచాయతీలతో పాటు, మండల పరిషత్, జిల్లా పరిషత్ లకు కూడా ఎన్నికలు ఈ ఏడాది జరగనట్టేనేని అభిప్రాయం పడుతున్నారు. కుల గణన, సర్వే డిసెంబరు 15వ తేదీలోగా పూర్తి చేయాలని గడువు విధించిన నేపథ్యంలో.. సర్వే ఫలితాలపై చర్చలు జరిపిన, తుది నివేదిక రూపొందాకే రిజర్వేషన్లు ఖరారు అవుతాయని, ఆ తర్వాతే కొత్త రిజర్వేషన్ల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఏడాది దాదాపు సొంతం స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముందుగా ఇప్పటికే పదవీ కాలాలు పూర్తయ్యి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పదినెలలుగా మగ్గుతున్న గ్రామ పంచాయతీలకు ఎన్నికల జరగాల్సి ఉంది. ఆ తర్వాత ఇటీవల మూడు నెల్ల కిందట పదవీ కాలం పూర్తయిన మండల పరిషత్ లకు, జిల్లా పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. దీనికోసం మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ( ఎంపీటీసీ సభ్యులు), జిల్లా ప్రాదేశిక నియోజజకవర్గ సభ్యులు (జెడ్పీటీసీ సభ్యులు) ఎన్నికలు జరిపి, పరోక్ష పద్ధతిలో తిరిగి మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీలు), జిల్లా పరిషత్ చైర్మన్ల ఎన్నికలు జరపాల్సి ఉంటుంది.వచ్చే ఏడాది జనవరితో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పాలక వర్గాల పదవీ కాలం కూడా పూర్తవుతుంది. దీంతో వీటికి కొత్త పాలకవర్గాలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అటు రూరల్, ఇటు అర్బన్ లోకల్ బాడీలకు ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉన్నందున వచ్చే ఏడాదిలో దాదాపు సొంతం ఎన్నికలే ఉండే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## ఉపా చట్టం రద్దు చేయాలి

**హైదరాబాద్** ఉపా చట్టాన్ని రద్దు చేసి బేషరతుగా రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని ప్రొఫెసర్ హర గోపాల్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేసారు. హైదారాబాద్ సిపిఐ ఆధ్వర్యంలో హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద నల్ల దుస్తులను ధరించి నిరసన దీక్షకు దిగారు. ప్రొఫెసర్ హర గోపాల్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకులపై విచారణ లేకుండా ట్రైయల్లో మగ్గుతున్న ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వ్యక్తులను అత్యంత క్రూరమైన ఉపా చట్టనీ కింద అరెస్టు చేసి చివరివరకూ అక్కడే ఉంచుకోవడం ఎంతవరకు సమంజసం . భారత న్యాయ స్థానంలో సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. ఉపా చట్టాన్ని రద్దు చేసేనీతవరకు ఊరుకూనేది లేదని అన్నారు.

## సోమవారం నుంచి ఫార్మా కళాశాలలు బంద్

**హైదరాబాద్** కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ తమని మోసం చేస్తుందని ఫార్మ కళాశాల లో టీచర్స్ పెన్ డౌన్ చేస్తూ నిరసన వ్యం చేస్తున్నారని తెలంగాణ ఫార్మసీ కాలేజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి జయపాల్ రెడ్డి అన్నారు హైదరాబాద్ ఫాతే? మైదాన లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..... జీతాలు లేక ఉపాధ్యాయులు ఈఎంఐ కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.మూడు సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న బకాయలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి తమని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోనే అధికంగా ఫార్మసీ కళాశాలలు మన రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. వచ్చే సోమవారం నుండి కళాశాలలు బంద్ చేస్తున్నామని వెల్లడించారు.

## మాదిగల మహాసభలు,నిరసనలు, రథయాత్ర, బల ప్రదర్శనతో కాంగ్రెస్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తాం

### - కార్యచరణ ప్రకటించిన మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్** కాంగ్రెస్ అధిష్టానానికి గాని, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ కు గాని ఎస్సీ వర్గీకరణ విషయంలో చిత్తశుద్ధి లేదని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్రంలో గాని, ఇటు రాష్ట్రంలో గాని వేసిన కమిషన్లు వాటి సిఫార్సులు ఎక్కడికి పోయాయి? కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు వేస్తుంది కానీ కమిషన్ల సిఫార్సులు మాత్రం అమలు చేయదు. కాంగ్రెస్ ప్రభుత్వాల విషయాల్లో ఇలాంటి ఉదాహరణాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కారు వేసిన కమిషన్ కూడా నమ్మశక్యం కాదు అని మాదిగలు బలంగా నమ్ముతున్నాం. వర్గీకరణ చేపడితేరేవంత్ రెడ్డి తమ ప్రయోజనాలు పోల్పోతామన్న భయం లో ఉన్నారు. రేవంత్ రెడ్డి విషయంలో మాదిగలు వర్గీకరణ కోసం పోరాడాలి, మాలలు వర్గీకరణను అడ్డుకోవాలి అనే అంశంతో తమ స్వప్రయోజనాలను కాపాడుకునే కుట్ర కోణం దాగుందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చేపడితే మాదిగ మాలలు అందరూ కలిసి మళ్లీ ఒకసారి తమ ఉమ్మడి ప్రయోజనాల కోసం ఉద్యమిస్తారని భయం రేవంత్ రెడ్డి సర్కార్లో ఉంది. రేవంత్ రెడ్డి హామీలు ఇవ్వడంలో ఎంత దిట్టో ఆ హామీలను అమలు చేయకుండా మోసం చేయడంలో కూడా అంతకన్నా అందవేసిన చేయ్యి. కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెద్దలు, ఇక్కడ ఉన్న డబ్బు గల కొంతమంది నాయకులు,టీవీ చానల్స్ తమ డబ్బు అధికారాన్ని ఉపయోగించి వర్గీకరణ జరిగితే తమ ఉనికిని అధికారాన్ని కోల్పోతామన్న భయంతో వర్గీకరణ అంశాన్ని అడ్డుకుంటున్నారు. అందుకే ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నిన్న నిజామాబాద్ కేంద్రంగా నిర్వహించిన మాదిగల కార్యాచరణ సమావేశం లో పలు అంశాలు చర్చించి మాదిగల భవిష్యత్తు కార్యాచరణను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా ప్రకటిస్తున్నామని అన్నారు.నవంబర్ నెలలో మొదట మహాసభలు, తరువాత నిరసనలు, రథయాత్రతో 21తేదీ హైదరాబాద్ కేంద్రంగా మాదిగల మహాబల ప్రదర్శనను చేపడతాం. మాదిగల బల ప్రదర్శన ఏ రూపం తీసుకుంటుందో దానికి రేవంత్ రెడ్డి సర్కారు మాత్రమే బాధ్యత వహించాలని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## కొలిమిగుండ్ల మండలంలో వైభవంగా పల్లె పండగ కార్యక్రమాలు...



**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకులు తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, బాయి కాటి బ్రదర్స్, బాల దస్తగిరి రెడ్డి, శేషారెడ్డి, ఇటిక్యాల గ్రామంలో తోట శివారెడ్డి, తోట విశ్వనాథరెడ్డి, హరికృష్ణ రెడ్డి, ఓ. శివ ప్రసాద్ రెడ్డి, ఓ .మధుసూదన్ రెడ్డి, కనకాద్రిపల్లె గ్రామంలో వి ఆర్ లక్ష్మిరెడ్డి, వెంకట మల్లారెడ్డి, సర్పంచ్ శివశంకర్, ఉప సర్పంచ్ రామలక్ష్మన్న, పెద్దన్న, రామిరెడ్డి, పెద్దిరెడ్డి, ఇంకా నాయకులు కార్యకర్తలు అధికారులతో కలిసి గురువారం నాడు పల్లె పండగ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలలో టిడిపి నాయకులు అధికారులకు కలిసి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వంలోని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిడిపి నాయకులు అన్నారు.

## విషపూరితమైన పాము కాటు..

### - మెడలో వేసుకుని..

**పాట్నా** బిహార్లో ఓ వ్యక్తి తనను కాటేసిన పామును మెడలో వేసుకుని ఆస్పత్రికి వచ్చాడు. భాగల్పూర్ లో ప్రకాశ్ మండల్ ను అత్యంత విషపూరితమైన రస్సెల్స్ వైపర్ కాటేసింది. భయపడకుండా దాని మూతిని పట్టుకుని మెడలో వేసుకుని ఆస్పత్రికి రావడంతో రోగులు, డాక్టర్లు భయంతో వణికిపోయారు. నేలపై పడిపోయినా పామును మాత్రం వదల్లేదు. దాన్ని పట్టుకుని ఉంటే చికిత్స చేయడం కష్టమని డాక్టర్లు చెప్పడంతో వదిలేశాడు. ప్రస్తుతం చికిత్స జరుగుతోంది.

## బోరుగడ్డ అనిల్ అరెస్టు

**గుంటూరు** తన భర్త మాజీ రిపబ్లికన్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుగడ్డ అనిల్ కుమార్ ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసారని అయన భార్త మౌనిక ఆరో?పించింది. గుంటూరు వేలంగిణి నగర్ లోని బోరుగడ్డ అనిల్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నా భర్త కు ఏలాంటి నోటీస్ లేకుండా ఇంట్లోకి చొరబడి తాళాలు పగల గొట్టి తీసుకు వెళ్లారని ఆరోపించింది. తన భర్తను తీసుకువెళ్లి రెండు గంటలు అవుతున్న పోలీసులు ఆచూకీ చెప్పడం లేదని ఆరోపించింది. నా భర్తకి ఇది జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని అంటోంది. నా భర్త బోరుగడ్డ అనిల్ కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన పోలీసులు సమాధానం చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేసింది. నా భర్త కోసం న్యాయ పోరాటం చేస్తానని అంటోంది.

## మాజీ ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీకి బిగిస్తున్న ఉచ్చు



**గుంటూరు** మాజీ ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీకి గడ్డుకాలం ఎదురయింది. చిలకలూరి పేట లోని శారద హైస్కూల్లో నాడు నేడు పనుల కింద 40 లక్షల రూపాయలు నిధులను మాజీ మంత్రి విడుదల రజిని ఆరోపణలు వచ్చాయిద. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది నాడు నేడు పనుల్లో జరిగిన ఈ అవినీతి వ్యవహారంలో విడదల రజనీపై స్కూలు ప్రిన్సిపల్ మరియు సిబ్బంది, మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేసారు.

## నివాస గృహాల మధ్య మద్యం షాపులు

### - స్థానికుల ఆందోళన




**చల్లపల్లి** నివాస గృహాల మధ్య షాపులు వెలుస్తూ ఉండడంతో ఆ ప్రాంతంలోని మహిళలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో నివాస గృహాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయరాదని, మద్యం షాపులు ఏర్పాటు చేస్తే మహిళలు పలు ఇబ్బందులకు గురి అవుతారని ఆందోళన చేయడంతో పాటు సంబంధిత శాఖ అధికారులకు వినతి పత్రం అందిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉండగా చల్లపల్లి బైపాస్ రోడ్డు లోని సాగర్ థియేటర్ మరియు కమ్యూనిస్టు కార్యాలయానికి అతి సమీపంలో నివాస గృహాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగిస్తున్నామని రేపటినుండి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందోనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాస గృహాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేస్తుంటే అధికారులు ప్రజల ఇబ్బందులను పట్టించుకోరా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల ఇబ్బందులను గమనించి నివాస గృహాల మధ్య మద్యం షాపులను ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు, మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**ఏలూరు** రైలు బండి కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఏలూరు నగరంలోని సత్రంపాడు రైల్వే వంతెన క్రింద చోటుచేసుకుంది ఏలూరు నగరంలోని సత్రంపాడు రైల్వే అండర్పాస్ వంతెన సమీపంలో తిరుపతి నుండి కాకినాడ వెళ్లే రైలు బండి కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని వయసు 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని రైల్వే పోలీసులు అంచనా వేస్తున్నారు. మృతుని ఎత్తు ఐదు అడుగుల 5 అంగుళాలు కాగా నలుపు రంగు జుట్టు సామాన్య దేహదారు కలిగి ఉన్నాడు గచ్చకాయ రంగు పొట్టి చేతుల చొక్కా నీళ్ల రంగు లోయర్ ధరించి ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్సై సైమన్ ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన పత్రిక తరలించారు. వివరాలు తెలిసినవారు ఏలూరు రైల్వే ఎస్సై సైమన్ సంప్రదించాలని సూచించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## పరిగి రోడ్ యాక్సిడెంట్‌లో ముగ్గురు మృతి

**పరిగి** వికారాబాద్ జిల్లా పూడూరు గేటు ముందు ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని ముగ్గురు యువకులు మృత్యువాతకు గురైయ్యరు. ఇద్దరు మేడికొండ గ్రామానికి చెందినట్లు మరో యువకుడు గొంగుపల్లి గ్రామానికి చెందినట్లు పోలీసులు గుర్తించారు.పూడూరు గ్రామంలో నుంచి మేడికొండ గ్రామానికి వెళుతుండగా హైదరాబాదు నుంచి సేడం వెళుతున్న, హైదరాబాద్ డిపో 1 ఆర్టిసి బస్సు బైక్ ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.బైక్ పై ఉన్న ఇద్దరు యువకులతో పాటు ఓ బాలుడు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు. ఘటన స్థలానికి చేరుకున్న పరిగి సిఐ ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్ని అదుపులోకి తీసుకొని బస్సును పోలీస్ స్టేషన్ కు తరలించారు .

## ఇషా ఫౌండేషన్‌లో చిన్నారులపై వేధింపులు

**హైదరాబాద్** అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఇషా ఫౌండేషన్ ఆధ్యాత్మికత ముసుగులో చిన్నారులపై వేధింపులకు పాల్పడే వారి పెంపకానికి కేంద్రంగా నిలుస్తుంది అని మాజీ అధ్యాపకులు యామిని రాగానే తెలిపారు. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఆశ్రమ నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఉష ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు.. విష విద్య ఇషా ఉష సంస్కృతి ఇషా నిషా హోమ్ స్కూల్లో 8,000 మంది పైగా విద్యార్థులు న్నారని తెలిపారు.

ఉషా సెంటర్లో విద్యా కార్యక్రమాల పేరుతో ఇషా సంస్కృతికి చెందిన బాలికలను అత్యధిక దీక్షలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో ఎనిమిదేళ్ల బాలికపై పలుమార్లు అత్యాచారం జరిగినప్పుడు బయటకు రాకుండా మౌనం వహించారని వారు తెలిపారు. ఉష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు తాను సాక్షాతపరమైన ఆత్మ అని మరియు కరుణతో నిండి ఉన్నాడని ఇషా సంస్కృతి మరియు ఇషా విద్యార్థులపై జరుగుతున్న ఆకృత్యాలపై ఎప్పుడు నోరు విప్పడం లేదని తెలిపారు. 12వ తరగతి చదువుతున్న ఆలైడీ మరణం యజమానియం నిర్లక్ష్యం వల్లే జరిగిందని వివరించారు. ఇషా ఫౌండేషన్ ఇషా ఎడ్యుకేషన్ చేస్తున్న ఈ దురాగతాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# కయ్యానికి కాలుదువ్వుతున్న కెనడా

కెనడా ప్రధాని ఓవరాక్షన్ రాను రానూ మితిమీరుతోంది. భారత్‌తో కయ్యం కోసం కాచుక్కుచ్చున్నట్లు కనిపిస్తుంది. తమ దేశానికి వలసొచ్చిన తీవ్రవాది కోసం దేశ భవిష్యత్తునే పణంగా పెడుతున్నాడు. కెనడాలోని సిక్కుల ఓట్ల కోసం సిగ్గు లేకుండా భారత్‌తో దౌత్య సంబంధాలను దెబ్బతీస్తున్నాడు. తమ దేశంలో జరిగిన ఓ తీవ్రవాది హత్యకు ఇటీవల భారత్‌ను నిందించిన ట్రూడో.. ఇప్పుడు, భారత్‌లో జరిగిన హత్యకు కారణమైన బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నాయని ఆరోపించాడు. ఈ ముఠాతో కెనడాలో హత్యలు చేయిస్తున్నారంటూ నోరు పారేసుకున్నాడు. ఏ దేశమైనా మరో దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చాలంటే ఒక అంతర్జాతీయ కారణం ఉండాలి. లేదంటే, అది తమ దేశంపై ఏదైనా ప్రభావం చూపుతుండాలి. అదీకాదూ అంటే, మానవహక్కుల ఉల్లంఘన వంటి వ్యవహారాల్లో కలుగుజేసుకోవచ్చు.. ఓ సలహా ఇవ్వొచ్చు, అభిప్రాయం వ్యక్తీకరించొచ్చు. అలాకాదని, కేవలం వారి రాజకీయ లాభాల కోసం మరో దేశంపై బురద చల్లాలనుకోవడం అవివేకమే అవుతుంది. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ఇదే చేస్తున్నాడు. అమెరికా, చైనాలు సైతం భారత్ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంటారు. అలాంటిది కెనడా లాంటి కంట్రీలకు అంత తలపొగరు ఉండటం కాస్త ఆశ్చర్యం కలుగజేస్తుంది. అయినా, కెనడా కయ్యం కావలి అనేటట్లే వ్యవహరిస్తోంది. భారత ప్రభుత్వంపై కెనడా తాజాగా మరోసారి ఆరోపణలు చేసింది. కెనడా గడ్డపై జరుగుతున్న తీవ్రమైన నేరపూరిత చర్యల్లో భారత్‌కు ప్రత్యక్ష ప్రమేయం ఉందని ఆరోపించింది. అయితే, కెనడా అధికారులు, తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాలను చూపించలేదు. కెనడాలో ఖలిస్థాన్ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకోవడానికి, లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నారని కెనడా ఆరోపించింది.యాధృచ్ఛికంగా.. అక్టోబర్ 12న ముంబైలో జరిగిన ఎన్సీపీ నేత బాబా సిద్ధిక్ హత్యలో లారెన్స్ బిష్ణోయ్‌కు ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఉన్న సమయంలో.. కెనడా వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య గ్యాప్ మరింత పెరగడానికి కారణం అయ్యాయి. అక్టోబర్ 14 అర్ధరాత్రి ప్రెస్‌తో మాట్లాడిన రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అధికారులు భారత్‌ను నిందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది కెనడాలో హత్యకు గురైన ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు సంబంధించిన దర్యాప్తు వివరాలను ఈ ప్రెస్‌మీట్‌లో పంచుకున్నారు. దీనితో, పాటు ఇతర సంబంధిత కేసుల్లోనూ భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని వెల్లడించారు. కెనడాలో హత్యలు, హింసాత్మక చర్యలకు భారత ప్రభుత్వం హస్తం ఉందని అన్నారు. నిజ్జర్ హత్యలో అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత్ హైకమిషనర్ సంజయ్ వర్మ, ఇతర దౌత్యవేత్తల పేర్లను చేర్చారు. అలాగే, కెనడాతో పాటు విదేశాల్లోని పలు సంస్థలను భారత ప్రభుత్వ ఏజెంట్లు సమాచార సేకరణకు ఉపయోగించుకుంటున్నారని కెనడా ఆరోపించింది. కొందరు వ్యక్తులు, సంస్థలను భారత ప్రభుత్వంతో కలిసి పని చేయమని ఒత్తిడి చేసి, బెదిరిస్తున్నారనీ.. ఇక, సేకరించిన సమాచారం ఆధారంగా కెనడాలోని సౌత్ ఏషియా కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడానికి భారత ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ ప్రకటించింది.2022 జూన్ నెలలో, సింగర్ సిద్ధూ మూస్ వాలా హత్య తర్వాత పంజాబ్‌లో హింసాత్మక నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌స్టర్ల ప్రమేయంపై కెనడాను భారత హైకమిషన్ అప్రమత్తం చేసింది. మూస్ వాలా హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బాధ్యత వహించగా? ఉత్తర భారతదేశంలో క్రైమ్ చేస్తున్న బిష్ణోయ్ ముఠా, ప్రధానంగా కెనడాలో దాని ఉనికికి సంబంధించి భారత్ కెనడాను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో.. తాజా ప్రెస్‌మీట్‌లో దీనిపై ప్రశ్నోత్తరాలు నడిచాయి

సిక్కు సంఘంలోని సభ్యులను భారతీయ ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నారా అని కెనడా పోలీస్ అధికారులను జర్నలిస్టులు అడిగారు. దీనికి, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ బ్రిగిట్టే గౌవిన్ మాట్లాడుతూ, దక్షిణాసియా సమాజాన్ని ఈ భారత్ ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నాయని.. ప్రత్యేకంగా కెనడాలోని ఖలిస్తానీ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. వ్యవస్థీకృత నేరాలు చేస్తున్న బిష్ణోయ్ గ్రూప్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో లింక్ ఉందని మేము నమ్ముతున్నామంటూ గౌవిన్ వెల్లడించారు. కెనడాలో అతిపెద్ద తీవ్రవాద దాడికి కారణమైన ఖలిస్తానీ ఉగ్రవాదులకు కెనడా ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని భారత్ కూడా ఆరోపిస్తోంది. 1985లో ఎయిర్ ఇండియా ఫ్లైట్-182పై బాంబు దాడిలో 329 మంది మరణించారు. అప్పటి నుండీ భారతదేశాన్ని నిందించడానికి, కెనడాలో భారత్ ప్రతిష్టకు భగం కలిగించడానికి ఖలిస్తానీలు పదేపదే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. సిక్కు వేర్పాటు వాదులైన ఖలిస్థానీ తీవ్రవాదులు చేసే వ్యవస్థీకృత నేరాలతో సంబంధాలున్న వ్యక్తులకు కెనడా రక్షణ కల్పించడపై భారత్ దశాబ్దాలుగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే, ఈ ఏడాది మేలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. నిజ్జర్ హత్యతో సంబంధం ఉన్న ముగ్గురు భారతీయులను అరెస్టు చేసిన తర్వాత కెనడా ఇమ్మిగ్రేషన్ విధానాన్ని విమర్శించారు. పంజాబ్ నుండి వ్యవస్థీకృత నేరాలతో లింక్‌లు ఉన్న చాలా మంది ఖలిస్థానీ తీవ్రవాదులను కెనడా స్వాగతిస్తుందనీ ఆరోపించారు. వీళ్లు భారతదేశంలో వాంటెడ్ క్రిమినల్స్ అనీ.. మీరు వారికి వీసాలు ఇచ్చారని కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు. కాగా, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్ హత్య జరిగిన రెండు రోజులకే బిష్ణోయ్ ముఠా సభ్యులతో భారతీయ ఏజెంట్లు కుమ్మక్కయ్యారని కెనడా ఆరోపించింది.ఇక, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ వ్యాఖ్యల తర్వాత, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కేసుపై భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎన్నిసార్లు అభ్యర్థించినప్పటికీ భారత్ సహకరించట్లేదని పేర్కొన్నారు. అయితే, ఎలాంటి ఆధారాలు చూపకుండా నిరాధార ఆరోపణలు చేసినందుకు భారత ప్రభుత్వం కెనడాపై తీవ్రంగా మండిపడుతోంది. అక్టోబర్ 14న భారత హైకమిషనర్‌పై కెనడా అధికారులు ఆరోపణలు చేసిన తర్వాత, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఘాటైన ప్రకటనను విడుదల చేసింది.

కెనడా ప్రధాని ట్రూడో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నట్లు పేర్కొంది. దీనికి నిరసనగా, ఆరుగురు కెనడియన్ దౌత్యవేత్తలను బహిష్కరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే, కెనడాలోని తమ హైకమిషనర్ సంజయ్ వర్మతో పాటు, మరికొందరు దౌత్యవేత్తలను కాల్ బ్యాక్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అయితే, భారత్ ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. ఆరుగురు భారత దౌత్యవేత్తలను తామే బహిష్కరించామని ఆయన చెప్పారు. నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వం సహకరించకపోవడమే ఇందుకు కారణమని ట్రూడో అన్నారు.

# భారత్ అమ్ములపొదిలోకి... ప్రిడేటర్ డ్రోన్లు

**న్యూఢిల్లీ :** ప్రిడేటర్ డ్రోన్లు చాలా సామర్థ్యం కలిగినవి. అటు ఇంటెలిజెన్స్ సమాచార సేకరణతో పాటు ఈ ప్రెడేటర్ డ్రోన్లు శత్రువును గుర్తించి దాడి చేయగలవు. వాస్తవానికి యుద్ధ భూమిలో సమాచారం ప్రాణవాయువు లాంటిది. కచ్చితమైన టార్గెట్ ను ఎంచుకుని దాడి చేయడానికి సహకరించడంతోపాటు.. ఆయుధాల వృథాను అరికడుతాయి. తాజాగా కొనుగోలు చేసిన ప్రిడేటర్లు దేశ సరిహద్దుల్లో భారత్‌కు ఆధిపత్యాన్ని అందించనున్నాయి. సముద్ర తీరాల్లోనే కాదు.. హిమాలయ శిఖరాల్లో మన సైన్యానికి కొత్త బలాన్ని తీసుకురానున్నాయి. ఇప్పటికే చైనా వద్ద చియాహాంగ్-4, వింగ్‌లంగ్-2.. దాయాది దేశం పాకిస్థాన్ వద్ద షహపర్-2, వింగ్‌లంగ్-2, బైరక్తర్ టీబీ2 వంటి డ్రోన్‌లు ఉన్నాయి. భారత్ వద్ద ఇప్పటి వరకు ఈ స్థాయి యూఏవీలులేవు. కానీ, ప్రస్తుత ప్రెడేటర్ల రాకతో, వద్ద పరిస్థితి మారుతుంది. ఈ డ్రోన్‌లకు అనేక ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనాతో వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి, పాకిస్థాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి కదలికలను వారు స్పష్టంగా గుర్తించగలుగుతాయి. ఈ ప్రెడేటర్లు శత్రువుల బంకర్లు, రాకెట్లు, క్షిపణి వ్యవస్థలను పసిగడతాయి. వీటి సాయంతో అత్యవసర సమయాల్లో ప్రత్యర్థులపై కూడా దాడి చేసి పట్టుకోగలుగుతాయి. భారత్ ఇప్పటికే ఈ రెండు స్కైగార్డియన్ డ్రోన్‌లను అమెరికాలోని జనరల్ అటామిక్స్ నుంచి లీజుకు తీసుకుంది. చైనా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినప్పుడు తూర్పు లడఖ్‌లో వీటిని మోహరించారు. ఎల్ఏసీ వెంట ఉన్న ఈ మానవరహిత వైమానిక వాహనాలు దళాలకు చాలా స్పష్టమైన చిత్రాలను అందించాయి.ఇటీవల హంటర్ కిల్లర్ గా పిలిచే ఎంక్యూ 9 బీ డ్రోన్ కొనుగోలుకు ప్రభుత్వం తుది ఆమోదం తెలిపింది. భారత సైనిక శక్తిని పెంచే లక్ష్యంతో భద్రతా వ్యవహారాలకు సంబంధించిన క్యాబినెట్ కమిటీ సీసీఎస్ ఈ ఆమోదం తెలిపింది. ఇందులో అమెరికా నుంచి 31 ప్రిడేటర్ లాంగ్ ఎండ్యూరెన్స్ డ్రోన్‌ల కొనుగోలు, అణుశక్తితో నడిచే రెండు జలాంతర్గాముల స్వదేశీ నిర్మాణానికి సంబంధించిన డీల్‌కు బుధవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎంక్యూ 9 బీ 'హంటర్ కిల్లర్' డ్రోన్‌లను అమెరికా జనరల్ అటామిక్స్ నుండి ఫారిన్ మిలిటరీ సేల్స్ ఛానెల్ కింద సుమారు 3.1 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యయంతో కొనుగోలు చేస్తారు. దాదాపు రూ.40,000 కోట్లతో అణుశక్తితో నడిచే రెండు జలాంతర్గాములను నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని సీసీఎస్ రెండు ప్రధాన సేకరణ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.ఈ రక్షణ ఒప్పందం అర్థం ఏమిటో మనం అర్థం చేసుకుందాం.. ఎందుకంటే ఇటీవల, తన అమెరికా పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో తన సమావేశంలో కూడా ఈ ఒప్పందాన్ని చర్చించారు. ఇదే ఎంక్యూ 9 బీ కిల్లర్ డ్రోన్, దీని ఒప్పందం చాలా కాలంగా చర్చించబడింది. త్వరలోనే ఈ ఒప్పందం తుది రూపుదిద్దుకోవచ్చని మోదీ అమెరికా పర్యటనలో వెల్లడైంది. చివరికి అదే జరిగింది.ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్ అనేది సుదూర శ్రేణి డ్రోన్, ఇది అధిక ఎత్తులో నిరంతర నిఘా సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ కిల్లర్ డ్రోన్ లలో సీ గార్డియన్, స్కై గార్డియన్ రెండు ప్రధాన రకాలు. ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్‌లు హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (ఊంఒఇ) విభాగంలోకి వస్తాయి. ఈ డ్రోన్‌లు అత్యాధునిక నిఘా పరికరాలతో గగనతలంలో ఎక్కువసేపు గడపగలవు. ప్రిడేటర్ డ్రోన్లు 50,000 అడుగుల ఎత్తులో 35 గంటల పాటు నిరంతరంగా ఎగురుతాయి.

ఇది గంటకు 442 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. వీటి పేలోడ్ కెపాసిటీ 1,700 కిలోలు. 450 కిలోల బరువున్న బాంబులను మోసుకెళ్లగలదు. వేరియంట్‌లను బట్టి ఈ డ్రోన్‌లలో స్వల్ప మార్పులు ఉన్నాయి. ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్లు చాలా దూరం నుండి లక్ష్యాలను ఛేధించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఇవి 1850 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రువులను లక్ష్యంగా చేసుకోగలిగేంత శక్తివంతమైనవి. భారతదేశం ఈ డ్రోన్‌లను కలిగి ఉండటంతో, పాకిస్తాన్‌లోని అనేక నగరాలను పర్యవేక్షించవచ్చు. ఇదొక్కటే కాదు. వాటికి చైనాపై కూడా కన్నేసి ఉంచొచ్చు. ఈ డ్రోన్‌లలో అనేక రకాల క్షిపణులు అమర్చబడి ఉంటాయి, ఇవి ట్యాంకులు, నౌకలు లేదా భూమిపై ఉన్న దేనినైనా నాశనం చేయగలవు. ఈ డ్రోన్‌ను అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ పరికరాల కంపెనీ 'జనరల్ అటామిక్స్' తయారు చేసింది.

# ఇక గాంధీలో ఐవీఎఫ్ సేవలు ఉచితం

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానలో తొలిసారి ఐవీఎఫ్ (ఇన్విట్రో ఫెర్టిలైజేషన్) సేవలు అందుబాటులోకి వచ్చాయి. గాంధీ హాస్పిటల్ ఎంసీహెచ్ బిల్డింగ్‌లోని ఐదో ఫ్లోర్‌లో ఉన్న ఫెర్టిలిటీ సెంటర్‌లో ఈ సేవలు ప్రారంభం అయ్యాయి. ఈ కృత్రిమ గర్భధారణ సేవలను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ఐవీఎఫ్ చేసే విధానాన్ని మంత్రులకు డాక్టర్లు వివరించారు. అనంతరం గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ బిల్డింగుల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. సంతానలేమి సమస్య వల్ల ఎంతో మంది దంపతులు ఇబ్బంది పడుతున్నారని, అలాంటి వారికి గాంధీలో పూర్తి ఉచితంగా ఐవీఎఫ్ సేవలు అందిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం పేపర్ల మీద ఫెర్టిలిటీ సెంటర్లను ప్రకటించిందని.. కానీ ఆచరణలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని 2017లో చెప్పి, 2023లో అధికారం కోల్పోయేవరకు కూడా అందుబాటులోకి తీసుకు రాలేదని మంత్రి గుర్తు చేశారు.ఈ విషయంలో తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉందని.. అందుకే ప్రకటించిన నెల రోజుల్లోనే ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఎంబ్రియాలజిస్ట్ సహా అవసరమైన స్టాఫ్‌ను నియమించామని, ఎక్విప్‌మెంట్, రీఏజెంట్స్, మెడిసిన్ కొనుగోలు కోసం నిధులు కేటాయించామని చెప్పారు. ఆధునిక జీవన విధానంతో ఎంతో మంది ఇన్‌ఫెర్టిలిటీ సమస్య బారిన పడుతున్నారని, చికిత్స కోసం ప్రైవేటు హాస్పిటళ్లకు వెళ్లి లక్షలు ఖర్చు చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఒక్క గాంధీకే ఫెర్టిలిటీ సేవలను పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించామని తెలిపారు. మరో 15 రోజుల్లోనే పేట్లబుర్జు దవాఖానలో ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ ఫెర్టిలిటీ సెంటర్లను, ఐవీఎఫ్ సేవలను విస్తరిస్తామని చెప్పారు. లక్షలు ఖర్చయ్యే చికిత్సను, పూర్తిగా ఉచితంగా అందజేస్తామన్నారు. ఐవీఎఫ్‌ను ఆరోగ్య శ్రీ కింద చేర్చామని ప్రకటించారు. తద్వారా మెడిసిన్స్ ను కూడా ఉచితంగా అందజేస్తామని మంత్రి అన్నారు.గాంధీ మెడికల్ కాలేజీలో చదువుతున్న అమ్మాయిల హాస్టల్ కోసం 7 అంతస్తుల బిల్డింగ్, బాయ్స్ హాస్టల్ కోసం 3 అంతస్తుల బిల్డింగ్, సీనియర్ రెసిడెంట్స్ హాస్టల్ కోసం 6 ఫ్లోర్ల బిల్డింగ్ నిర్మిస్తున్నామని మంత్రి దామోదర తెలిపారు. ఇందుకోసం రూ.80 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే సుమారు రూ.120 కోట్లతో ఉస్మానియా మెడికల్ కాలేజీలో హాస్టల్ బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. హాస్టల్ బిల్డింగుల సమస్యను జూనియర్ డాక్టర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని.. వారు తెలిపిన రెండ్రోజుల్లోనే సుమారు రూ.200 కోట్లు కేటాయించామని ఆనందం వ్యక్తం చేశారు.. పది సంవత్సరాల నుంచి ఉస్మానియా హాస్పిటల్ పెండింగ్ లో ఉందని..పెండింగ్ లో ఉన్న కొత్త బిల్డింగ్‌కు కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. రోడ్డు యాక్సిడెంట్లు, ఇతర ఎమర్జెన్సీ ఘటనల్లో బాధితుల ప్రాణాలు కాపాడేందుకు 74 ట్రామాకేర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. గోషామహల్‌లో సుమారు 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. క్యాన్సర్ పేషెంట్లను ఆదుకోవడానికి 6 రీజినల్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్టు మంత్రి వెల్లడించారు.

## నెలాఖరుకు రుణమాఫీ పూర్తయ్యేనా..

**నిజామాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తుంది. ఈ ప్రక్రియలో ఇప్పటికే రైతులకు రుణమాఫీ కాగా...పలు సాంకేతిక కారణాలతో పలువురికి రుణమాఫీ నిలిచిపోయింది. రుణమాఫీ కాని వారి సమస్యలు పరిష్కరించి...అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అయ్యేలా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు సాంకేతిక అడ్డంకులు తొలగించే పనిలో ఉన్నారు. మరో 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రులు అంటున్నారు.రుణమాఫీపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 31 నాటికి రూ.2 లక్షలలోపు రుణాలు ఉన్న, అర్హులైన వారందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టమైన ప్రకటన చేశారు. నవంబర్ 1 నుంచి రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలున్న రైతుల రుణమాఫీపై ప్రక్రియ చేపడతామన్నారు. దీంతో రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులు... ముందుగా పైన ఉన్న రుణాన్ని అక్టోబర్ 31లోపు క్లియర్ చేసుకోవాల్సి ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే రూ.31 వేల కోట్ల రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం నల్లగొండ ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ....గత 5 ఏళ్లలో రైతులు ఏ బ్యాంకులో ఎంత రుణం తీసుకున్నా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం కేబినెట్ నిర్ణయించిందన్నారు.ఇప్పటి వరకూ 22 లక్షల రేషన్ కార్డులు కలిగిన రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నగదు ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ నెలాఖరు నాటికి రేషన్ కార్డులు మిగిలిన 4 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. రూ.2 లక్షల పైన రుణాల మాఫీపై షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు. ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.రైతు భరోసాపై కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారు. త్వరలోనే రైతు భరోసా కింద ఎకరానికి రూ.7,500 అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,000 రైతు భరోసా ఇస్తామన్నారు. 2025 మార్చి 31 లోపు రైతులందరికీ రైతు భరోసా కింద 2 విడతల్లో ఎకరానికి రూ.7,500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు.అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో రూ.13,500 కోట్లు రెండు విడతలుగా మాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 26 రోజుల్లో రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. మరో రూ.13 వేల కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. త్వరలోనే రూ.13 వేల కోట్ల రుణమాఫీ పూర్తిచేస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు.

# రెంట్ ఏ బాయ్...ఆర్ గాళ్...

**న్యూఢిల్లీ :** ఎన్నో సంస్కృతులు, సంప్రదాయాలు, వింతలు ఈ ప్రపంచంలో ఉన్నాయి. ప్రదేశాలను బట్టి వాటి సంప్రదాయాలు మారిపోతుంటాయి. ఇండియాతో పోలిస్తే మిగతా దేశాలు సంప్రదాయాలు వేర్వేరుగా ఉంటాయి. పాశ్చాత్య దేశాలు మన కంటే ఓ 20 ఏళ్లు ముందుగానే ఉంటాయని చెప్పవచ్చు. ఇండియాలో చూసుకుంటే ఎప్పుడో పాశ్చాత్య దేశాల్లో ఉండే కల్చర్ ఇప్పుడు ఇక్కడ ట్రెండ్ అవుతోంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బాయ్ ఫ్రెండ్, గర్ల్ ఫ్రెండ్ ఉండటం ఒక ట్రెండ్ అయిపోయింది. అసలు లవర్ ఉన్నవారిని కంటే లేని వారిని చూసే షాక్ అవుతున్నారు. అలా ట్రెండ్ మారింది. సాధారణంగా గదులు, దుస్తులు, సామానులు వంటివి అద్దెకి ఇస్తారు. కానీ బాయ్ ఫ్రెండ్ లేదా గర్ల్ ఫ్రెండ్‌ను అద్దెకు ఇస్తారనే విషయం మీకు తెలుసా? అయితే ఇది మన దేశంలో కాదు. అభివృద్ధిలో దూసుకుపోతున్న జపాన్‌లో గర్ల్ ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్‌ను రెంట్‌కి ఇస్తారు. పూర్తి వివరాల్లో తెలుసుకుందాం.ప్రతి ఒక్కరికి లైఫ్‌లో అన్ని విషయాలు షేర్ చేసుకునే ఒక వ్యక్తి ఉండాలని కోరుకుంటారు. వాళ్ల బాధలను ఎవరితో షేర్ చేసుకోకుండా మనస్సులోనే నలిగిపోతుంటారు. ఇలాంటి వారి బాధలను చూడలేక జపాన్ ప్రభుత్వం రెంట్ ఏ గర్ల్ ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్ విధానాన్ని తీసుకొచ్చింది. బాధలు షేర్ చేసుకోకపోవడం వల్ల ఒంటరితనానికి ఎక్కువగా బానిస అవుతున్నారు. దీని నుంచి విముక్తి కల్పించడానికి జపాన్ ప్రభుత్వం అద్దె పార్ట్‌నర్ పథకాన్ని ప్రారంభించింది. గంటలు లేదా రోజులు ఇలా పార్ట్‌నర్‌ను అద్దెకు తీసుకోవచ్చు. దీనికోసం ప్రభుత్వం కొన్ని వెబ్‌సైట్‌లను కూడా ప్రవేశపెట్టింది. అయితే ప్రభుత్వం అనుమతి ఉన్న వెబ్‌సైట్‌లలో మాత్రమే అద్దె తీసుకోవాలి. అయితే ఈ స్కీమ్‌లో ఎక్కువ ఖరీదుకే పార్ట్‌నర్‌లను అద్దెకు తీసుకోవాలి. కనీసం గంటకు రూ.3 వేల రూపాయిలు అద్దె కట్టాలి. అయితే కేవలం గంటకు బుక్ చేసుకోవడం కుదరదు. రెండు గంటల పాటు తప్పకుండా బుక్ చేసుకోవాలిఈ స్కీమ్‌లో మొదటిసారి ఉచితమే. తర్వాత నుంచి మనమే బుక్ చేసుకోవాలి. అయితే మీకు నచ్చిన అమ్మాయి రాదు. నచ్చిన అమ్మాయి కావాలంటే మళ్లీ రూ. 1200 కట్టాలి. అప్పుడే మీరు కోరిన పార్ట్‌నర్‌ను అద్దెకు ఇస్తారు. అయితే ఇందులో కొన్ని రూల్స్ ఉన్నాయి. అమ్మాయి లేదా అబ్బాయిని రెంట్ తీసుకుంటే డైరెక్ట్‌గా వాళ్లతో కాంటాక్ట్ కాకూడదు. అలాగే ఇంప్రెస్ చేయాలని బహుమతులు వంటివి ఇవ్వకూడదు. ఈ రూల్ ఇద్దరికీ వర్తిస్తుంది. ఈ పద్ధతి జపాన్‌లో ఎప్పటి నుంచో ఉందని సమాచారం. 1990 నుంచే ఈ కల్చర్ ఉందని, ప్రస్తుతం ఇంకా పెరిగిందని తెలుస్తోంది. ఇండియాలో ఇదే స్కీమ్ వస్తుందో? రాదో? ఒకవేళ వస్తే కనీసం 20 ఏళ్లు అయిన పట్టొచ్చు. మరి ఈ స్కీమ్ మీద మీ అభిప్రాయం ఏంటో కామెంట్ చేయండి.

# యువతి అత్యాచారాన్ని ఛేధించిన గచ్చిబౌలి పోలీసులు

**హైదరాబాద్** గచ్చిబౌలి పోలీసులు యువతి అత్యాచారం కేసులో నిందితుడిని అరెస్టు చేసారు. ఘటన జరిగిన రోజు తెల్లవారుజామున రెండు గంటల 15 నిమిషాల ప్రాంతంలో బాధితురాలిని నిందితుడు ఆటోలో ఎక్కించుకొని గచ్చిబౌలికి తీసుకెళ్తూ మార్గమధ్యలో అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సమయంలో రాపిడో వ్యక్తి ద్వారా బాధితురాలు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ప్రత్యక్ష సాక్షుల ఆధారంగా నేరస్థున్ని అదుపులోకి తీసుకున్నారు. జంగం ప్రవీణ్ అనే వ్యక్తిని ఆల్విన్ కాలనీలో అదుపులోకి తీసుకున్నారు.

## అశోక్ నగర్‌లో మరోసారి నిరసనకు దిగిన గ్రూప్ అభ్యర్థులు

**హైదరాబాద్** అశోక్ నగర్ లో గ్రూపు పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్దులు మరోసారి నిరసనకు దిగారు. ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేసారు. గతంలో జరిగిన పిలిమ్స్ పరీక్షల్లో తప్పులు జీవో 29 సవరించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేసారు. దాంతో అశోక్ నగర్ లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఒక్కసారిగా నిరసనకారులు అశోక్ నగర్ లోని రోడ్డుపైకి వచ్చారు. దాంతో పోలీసులు భారీ గా మోహరించారు.

# మహారాష్ట్రలో పీచేమూడ్...

**హైదరాబాద్ :** వచ్చే నెలలో జరుగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేయడంపై బీఆర్ఎస్ పార్టీ మౌనం పాటిస్తుంది. జాతీయస్థాయిలో ఎదగడం కోసమే పేరు మార్చుకున్న బీఆర్ఎస్ పార్టీ, సొంత రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో అంతర్ రాష్ట్ర రాజకీయాలకు దూరంగా ఉండనున్నట్లు తెలుస్తుంది. 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితిగా పార్టీగా పేరు మారింది. ఆ తర్వాత జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిస్సా, బీహార్ రాష్ట్రాలలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆయన మహారాష్ట్రపై ఎక్కువ దృష్టి పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయం కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.బీఆర్ఎస్ మహారాష్ట్రలో 4 భారీ బహిరంగ సభలు నిర్వహించింది. మహారాష్ట్రలో బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోయిన కానీ ప్రధాన పార్టీలకు ఎంతో కొంత పోటి ఇస్తుందని అంతా భావించారు. అప్పట్లో మహారాష్ట్ర నుంచి కొంతమందికి రాష్ట్ర ప్రభుత్వంలో పోర్ట్‌ఫోలియో ఉన్న బాధ్యతలు కూడా అప్పజెప్పారు. అదిలాబాద్ నిజామాబాద్ ఎమ్మెల్యేలకు నాందేడ్‌తో పాటు తెలంగాణకు ఆనుకొని ఉన్న మహారాష్ట్ర ప్రాంతాలకు ఇంఛార్జులుగా నియమించారు. ఇక అన్ని సిద్ధం చేసుకున్నా తర్వాత ఎన్నికల రంగంలోకి దూకడమే ఆలస్యం అనుకున్న సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ దెబ్బతినడంతో కేసిఆర్ వ్యూహాలు తలకిందులయ్యాయి. అప్పటి నుంచి ఆయా రాష్ట్రాల్లో ఉన్న శాఖల బాధ్యులు, నాయకులు ఒక్కొక్కరిగా రాజీనామా చేయడం మొదలుపెట్టారు. పార్టీ కార్యాలయాలకు కూడా రావడం లేదు. కేసీఆర్ కూడా ఇతర రాష్ట్రాల్లో రాజకీయాలపై దృష్టిపెట్టడం తాత్కాలికంగా ఆపివేసినట్లు చర్చ జరుగుతుంది.తాజాగా మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అందరి దృష్టి మళ్లీ బీఆర్ఎస్‌పై పడింది. గతంలో హడావుడి చేసిన పార్టీ ఇప్పుడు ఎవరికైనా మద్దతిస్తుందా? లేక తెలంగాణ బోర్డర్‌లో ఉన్న నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ వైపు నుంచి మాత్రం ఎలాంటి సమాధానం రావడం లేదు. పూర్తిగా తెలంగాణపై దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీచేస్తుందా? లేదా అనేది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. జాతీయ రాజకీయాల్లో క్రియాశీలంగా రాణించాలని అనుకున్నా బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతానికి బ్రేక్ పడ్డట్లే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నియోజకవర్గాలకు దూరంగా మాజీలు

**మహబూబ్ నగర్ :** పదేండ్ల పాటు అధికారంలో ఉండి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు దూరంగానే ఉంటున్నారు. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నారే తప్ప.. నియోజకవర్గ కేంద్రాలలో ఉండడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ అయోమయానికి గురవుతోంది. గులాబీ పార్టీని నమ్ముకుని కొనసాగడమా.. లేదా పార్టీ మారడమా అన్న ఆలోచనలలో క్యాడర్ తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేనాటికి క్యాడర్ లో పెద్ద ఎత్తున మార్పులు జరగవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్థానాల పునర్విభజన, మహిళ రిజర్వేషన్ అమలు ప్రక్రియలు ఒకింత భయపెడుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఏ మండలాలు.. ఏ నియోజకవర్గంలో చేరుతాయో.. తమ సొంత మండలం తాను పోటీ చేయాలని అనుకుంటున్న నియోజకవర్గంలో ఉంటుందో లేదో..!? మహిళా రిజర్వేషన్ అమలు అయి తమ కోరుకుంటున్న స్థానాలు మహిళలకు వెళ్లిపోతే తమ పరిస్థితి ఏంటి ...?అని ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు, పునర్విభజన సంగతులు ఎలా ఉన్నా.. ఇప్పటినుండి ఖర్చులు పెట్టడం ఎందుకు అని ఆలోచనలు చేస్తూ మాజీలు.. వచ్చామా.. చూసామా.. వెళ్ళామా..! అన్నట్లుగా వ్యవహరిస్తుండడం పార్టీ క్యాడర్‌లో ఆందోళనలను కలిగిస్తోంది.ఎన్నికల అనంతరం మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు స్థానికంగా ఒకరు కూడా ఉండటం లేదు.

పండుగల సమయాలలో ఒక్కరు ఇద్దరు మినహాయిస్తే.. మిగిలిన వారు ఎవరు కూడా నియోజకవర్గ ప్రజలకు.. పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉండటం లేదు. పార్టీ కార్యక్రమాలు ఏమైనా ఉంటే నడపదడప వచ్చిపోవడమేనా ఇస్తే పార్టీ క్యాడర్ కు ఇబ్బందులు వస్తే వారికి అండగా కూడా ఉండడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు మాజీలు అయితే ఓడిపోయిన తర్వాత నియోజకవర్గానికి ఒకటి రెండుసార్లుక్ మాత్రమే వచ్చి వెళ్లినట్టు పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి.మాజీలు అంటిముట్టనట్టుగా అన్నట్లుగా ఉంటుండడంతో.. స్థానిక నేతలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం పక్క చూపులు చూస్తున్నట్లు సమాచారం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే లక్ష్యంతో అధికార పార్టీ నాయకులు కార్యకర్తలతో సమాలోచనలు చేయడానికి పలువురు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరించుకుంటే క్యాడర్ ఎవరి దారిన వాళ్ళు వెళ్లడం ఖాయమని పలువురు నాయకులు అంటున్నారు.

# బాలినేని ఒంటరైపోయారా...

**ఒంగోలు :** అన్న తోప్ దమ్ముంటే ఆపు. బాలినేని అంటే ఓ బ్రాండ్. తాను చేరుతానంటూ ఏ పార్టీ అయినా గంతులేస్తుంది. వైసీపీలో ఉన్నప్పుడు ఆ మాజీమంత్రి చెప్పుకునే తీరు ఇలాగే ఉండేది. సరే వైసీపీకి పవర్ పోయింది. సార్ ఇక ఫ్యాన్ స్విచ్ ఆఫ్ చేశారు. గ్లాస్ పట్టుకున్నారు. ఈ ప్రాసెస్ అంతా రగిలిపోతున్న రాజకీయాల మధ్యే జరిగింది. సరే వెళ్లాక అంతా సెట్ అవుతుందనుకున్నారు. కానీ ఎంట్రీకి ముందున్నదానికంటే.. ఎంట్రీ ఇచ్చాకే అసలు సీన్ కనిపిస్తుందట. ఇప్పుడు ఎగ్జిట్ అవలేం..అలా అని గ్లాస్ పట్టుకుని టీ తాగలేం అన్నట్లుగా మారిపోయిందట ఆయన పరిస్థితి. వెళ్లామా..కండువా కప్పుకున్నామా..పార్టీలో చేరామా అని సోసో అన్నట్లుగా కథ నడిపిస్తున్నారట.మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి.. విచిత్రపరమైన రాజకీయ పరిస్థితులను ఫేస్ చేస్తున్నారు. ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే దామరచర్ల జనార్ధన్ వ్యతిరేకించినా జనసేన చీఫ్ కండువా కప్పడంతో..ఇక తన హవాకు అడ్డు ఉండదని భావించిన బాలినేనికి ఊహలు గుసగుసలు ఆడుతున్నాయట. జనసేనలో చేరాకే ఆయనకు అసలు సంగతేంటే అర్థం అవుతోందట. వస్తామన్నాం చేర్చుకున్నారు..సఖ్యత లేదు..సయోధ్య లేదు. సొంత నియోజకవర్గంలో ఫ్లెక్సీ మీద తన ఫోటో చూసుకునే పరిస్థితి లేదు. ఏందిదీ అనుకున్నారట. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌తో ఒంగోలులో సభ పెడతానన్న బాలినేని ఎందుకు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారో అర్థం కావడం లేదట.ఒంగోలు కూటమి నేతలు వేస్తున్న ఏ ఫ్లెక్సీలో కూడా బాలినేని పేరు, ఫోటో కనిపించడం లేదు. అంతా బాలినేని గడ్డిపోచలా తీసేస్తున్నారు కూటమి నేతలు. దీంతో ఒంగోలు పాలిటిక్స్‌లో మాజీమంత్రి ఒంటరైనట్లు కనిపిస్తోంది. బాలినేని కూడా జనసేనలోకి వెళ్లి హవా నడిపిద్దామనుకుంటే ఇలా అయ్యిందేంట్రా అని అనుచరులతో వాపోతున్నారట. సర్లే ఎలాగూ చేరిపోయాం.. మన మీద అయితే విచారణలు, కేసులు ఉండవు..ఎందుకంటే ఇప్పుడు పవర్‌లో పార్టీలో ఉన్నాం అని అనుచరులతో చెప్పుకుంటూ సంబర పడిపోతున్నారట.మరోవైపు బాలినేనిని మాత్రమే పార్టీలో చేర్చుకున్న జనసేనాని..ఆయన అనుచర వర్గాన్ని మాత్రం లైట్ తీసున్నట్లు టాక్. దీంతో లోకల్ వైసీపీ క్యాడర్, లీడర్లు బాలినేనితో ఉన్నారా లేక.. ఫ్యాన్ పార్టీలోనే కొనసాగుతున్నారా అర్థం కాని సిచ్యువేషన్ ఉంది. బాలినేని అనుచరవర్గ కార్పొరేటర్లు ఇంతవరకు వైసీపీకి రాజీనామా చేయలేదు. కానీ జనసేన నేత బాలినేని వెంటనే తిరుగుతూ జై కొడుతున్నారు. బాలినేని ఏదైనా కార్యక్రమంలో పాల్గొంటే ఆయనతో పాటే అటెండ్ అవుతున్నారు. దీంతో బాలినేని వెంట నడుస్తున్న నేతలను కట్టడి చేసేలా వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇదే పరిస్థితుల్లో గతంలో బాలినేని కేబుల్ వ్యాపారాల్లో అన్ని తానై వ్యవహరించిన పారిశ్రామికవేత్త, జనసేన నేత రవిప్రియ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ఎన్నికలకు ముందు నుంచి బాలినేనికి దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. కేబుల్ బిజినెస్‌తో పాటు, నాగులప్పులపాడు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బాలినేని వల్ల మోసపోయి తీవ్రంగా నష్టపోయాననే భావనలో కంది రవిశంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆయనకు బాలినేని అంటేనే గిట్టడం లేదట. ఈ పరిస్థితులన్నీ గమనించే బాలినేని జనసేనలోకి వెళ్ళారన్న టాక్ వినిపిస్తోంది. తాను వైసీపీలోనే కొనసాగితే కోలుకోలేని దెబ్బతింటానన్న భయంతోనే జనసేనలో చేరి సేఫ్ జోన్‌లోకి వెళ్లాడన్న చర్చ జరుగుతోంది.

బాలినేనిని ఇబ్బందుల నుంచి బయటపడేసేందుకు..వైసీపీ నేత నెల్లూరు రెడ్డైన ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆయనను జనసేనలోకి పంపించారన్న టాక్ వినపడుతోంది.నెల్లూరు రెడ్లు బాలినేనిని జనసేనలోకి పంపించడంలో వెనక పెద్ద కారణాలే ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. ఒంగోలులోని శ్రీకర విల్లాస్, బల్లికురువ మండలం బొగ్గుల కొండ, కూకట్‌పల్లిలో 8 సంస్థలకు చెందిన మైనింగ్ భూములు, వైజాగ్ దగ్గరలోని దస్పల్లా, అచ్యుతాపురం ఫారెస్ట్ ల్యాండ్, గాజువాక మండలం తుంగ్లం గ్రామంలో ఏపీఐఐసీ భూములు, టంగుటూరు మండలం అనంతవరం గ్రామ భూముల ఆక్రమణ ఆరోపణల నుంచి బయటపడేందకేనన్న చర్చ జరుగుతోంది.

## రాజధాని ఆర్కిటెక్ట్‌ల ఖరారుకు బిడ్లు

**విజయవాడ :**ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి రావడంతో అమరావతి రాజధాని పనులు స్పీడందుకున్నాయి. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ దాదాపు పూర్తైంది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి ప్రాంతంలో నిర్మించే అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం, అధికారుల కార్యాలయాల ఆకృతులపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.2014లో అధికారం చేపట్టిన టీడీపీ...అమరావతిని రాజధానిగా ప్రకటించింది. అనంతరం రాజధానిలో ప్రభుత్వ, అధికారుల భవనాలకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేసింది. అమరావతిలో ఐకానిక్ భవనాలకు డిజైన్లను 2018లో లండన్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ రూపొందించింది. అమరావతిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, అధికారుల కార్యాలయ భవనాల డిజైన్లు మార్చకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2018లో నార్మన్ ఫోస్టర్ ఇచ్చిన డిజైన్లనే కొనసాగించేలా యోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. ఐకానిక్ బిల్డింగ్ ల డిజైన్లపై ఉన్నతస్థాయిలో చర్చించారు. ఆరేళ్ల క్రితం ఆకృతుల్లో.. ఇప్పుడేమైనా మార్పుచేర్పులు చేయాలా? అనే విషయంపై చర్చించారుఅమరావతిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, అధికారుల కార్యాలయ భవనాల డిజైన్లు మార్చకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2018లో నార్మన్ ఫోస్టర్ ఇచ్చిన డిజైన్లనే కొనసాగించేలా యోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. ఐకానిక్ బిల్డింగ్ ల డిజైన్లపై ఉన్నతస్థాయిలో చర్చించారు. ఆరేళ్ల క్రితం ఆకృతుల్లో.. ఇప్పుడేమైనా మార్పుచేర్పులు చేయాలా? అనే విషయంపై చర్చించారు. ఐకానిక్ భవనాల బాహ్య ఆకృతుల్లో ఎలాంటి మార్పులు చేయరాదని, అవసరమైతే అంతర్గతంగా మార్పులు చేయాలని ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. డిజైన్లు మారిస్తే మరో ఏడాదిన్నర సమయం వృథా అవుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. హైకోర్టు, సచివాలయం నిర్మాణాల పునాదులు ఇప్పటికే పూర్తయినందున...వీటి డిజైన్లు మార్చాలనుకోవడం సరికాదన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చింది. హైకోర్టు భవన డిజైన్ కు సంబంధించి హైకోర్టు న్యాయమూర్తులతో ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు భేటీ అయ్యి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఐకానిక్ భవనాల డిజైన్లకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ఆర్కిటెక్ట్ నియామకానికి సీఆర్‌డీఏ ఇటీవల టెండర్లు పిలిచింది. మరో మూడు, నాలుగు రోజుల్లో బిడ్ లు తెరిచి ఆర్కిటెక్ట్ ను ఖరారు చేయనున్నారు. నార్మన్ ఫోస్టర్ సంస్థ కూడా బిడ్ ను దాఖలు చేసింది. హైకోర్టు, సచివాలయ భవనాల పునాదులు పటిష్ఠంగానే ఉన్నాయని ఐఐటీ చెన్నై నిపుణులు సర్టిపై చేసిన విషయం తెలిసిందే.

## విశాఖపట్నానికే ప్రాజెక్టు 77

**విశాఖపట్టణం :** ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నానికి పెట్టుబడులు తరలివస్తున్నాయి. విశాఖలో లులు మాల్, మల్టీప్లెక్స్ ఏర్పాటు చేస్తామని లులు గ్రూప్ ఇప్పటికే ప్రకటించింది. అటు టీసీఎస్ సైతం విశాఖపట్నానికి తరలిరానున్నట్లు ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల వెల్లడించారు. ఇప్పుడు విశాఖను ఆర్థికంగా మరింత బలోపేతం చేసే విధంగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా అణుశక్తితో దాడి చేయగలిగే రెండు జలాంతర్గాములను దేశీయంగా అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుతో పాటుగా 31 ఆయుధాలతో కూడిన ఓఖ్-9ః ప్రిడేటర్ డ్రోన్‌లను అమెరికా నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఇందుకు ఆమోదం తెలిపింది. చైనా దూకుడు కళ్లెం వేయడానికి న్యూక్లియర్ పవర్డ్ అటాక్ సబ్ మెరైన్లు ఉండాలని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వీటిని దేశీయంగా తయారు చేయాలని భావిస్తోంది. ఇక ఈ ప్రాజెక్టుకు.. ప్రాజెక్ట్ -77గా నామకరణం చేశారు. రూ.40000 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. అయితే సుధీర్ఘకాలంగా దీనికి ఆమోదం లభించలేదు. అయితే ఇటీవల జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఆమోదం లభించింది. ప్రాజెక్ట్ -77లో భాగంగా అణుశక్తితో దాడి చేయగలిగే రెండు జలాంతర్గాములను అభివృద్ధి చేయనున్నారు. నౌకాదళ పరిభాషలో వీటిని ఞాఔ అని పిలుస్తారు. ఇక ఇందులో క్షిపణులు, టార్పెడోలు, ఇతరత్రా ఆయుధాలు కూడా ఉంటాయి.అయితే ఇంతటి ప్రతిష్టాత్మకమైన ఈ రూ.40000 కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం విశాఖపట్నాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. విశాఖలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ జలాంతర్గాములను తయారు చేయనున్నట్లు సమాచారం. అయితే మొదటి జలాంతర్గామిని తయారు చేయడానికే 10 నుంచి 12 ఏళ్లు పడుతుందని అంచనా. రెండు ఞాఔలు 95 శాతం దేశీయంగా తయారుకానున్నట్లు సమాచారం. కొన్ని డిజైన్ కన్సల్టెన్సీ కోసం మాత్రమే విదేశీ సహాయం తీసుకుంటామని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా.. స్థానికంగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఉపయోగం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.

## తీరం దాటిన వాయుగుండం

**అమరావతి** వాయుగుండం తీరం దాటింది. గురువారం తెల్లవారుజామున సుమారు 4:30 సమయంలో తీరం దాటింది. చెన్నైకి దగ్గరగా పుదుచ్చేరి-నెల్లూరు మధ్య తీరం దాటినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. వాయుగుండం క్రమంగా బలహీనపడింది. పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ అల్పపీడనంగా బలహీనపడింది. కొన్ని చోట్ల భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తారు వర్షాలు కురిసే అవకాశం వుంది. తీరం దాటినప్పటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

## చెట్టు కూలి ఒకరు మృతి.. మరోకరికి గాయాలు

**హైదరాబాద్** రోడ్డు పక్క చెట్టు కూలి వెల్లుతున్న బైక్ పై పడటంతో ఒకరు మృతి చెందారు.
మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఐఎస్ సదన్ చౌరస్తా నుంచి చంపాపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై ఒక్కసారిగా వేప చెట్టు కూలిపోయింది. అదే సమయంలో అక్కడనుంచి వెళు తున్న బైకుపై పడటంతో రఒకరు మృతి చెందగా మరికరికి తీవ్ర గాయాలయ్యాయి.

## హైదరాబాదులో ఐటీ సోదాలు

**హైదరాబాద్** గురువారం ఉదయం నగరంలో ఐటీ సోదాలు జరగడం కలకలం రేపాయి. గూగి ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ సంస్థలపై ఐటీ సోదాలు జరుగుతున్నాయి.

30 చోట్ల ఏకకాలంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ రంగారెడ్డి మెదక్లలో సంగారెడ్డిలో సోదాలు నిర్వహిస్తున్నారు. కొల్లూరు, రాయదుర్గం లో ఐటి సోదాలు జరుగుతున్నాయి. అన్విత బిల్డర్స్ పై ఐటి సోదాలు జరిగాయి.

## కుళ్లిపోయిన స్థితిలో యాచకురాలి మృతదేహం లభ్యం

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్గుల్ దుర్గమాత గుడి సమీపంలోని పార్వతీపురం ప్యారం ఆశ్రమం వెనకు కుళ్లిన పోయిన స్థితిలో గుర్తుతెలియని యాచకురాలు (55) మృతదేహం లభ్యం అయింది.

## భైరెడ్డి సిద్ధార్ధరెడ్డి...గాయబ్

**కర్నూలు :** వైసీపీ ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మంత్రులు, నామినేటెడ్ పదవులలో ఉన్న నాయకులు ఇష్టారీతిన వ్యవహరించారు. అలాంటి జాబితాలో మాజీ మంత్రులు ఉన్న కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబు, రోజా ఇలా చెప్పుకుంటూ వస్తే ఉమ్మడి కర్నూలు జిల్లా కు చెందిన మాజీ శాప్ చైర్మన్ భైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తమదైన స్టైల్‌లో నోరు పారేసుకున్నారు. అలాంటి భైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్రస్ లేకుండా పోవడం హాట్‌టాపిక్‌గా మారింది. నందికొట్కూరు నియోజకవర్గ యువ నాయకుడు భైరెడ్డి సిద్ధార్థరెడ్డి కనపడుట లేదని అని నెటిజన్లు పోస్టులు పెడుతున్నా అతని అడ్రస్ దొరకడం లేదంట.భైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ యువతను సైతం తన ప్రసంగాలు, పోస్టులతో యూత్‌తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో భైరెడ్డి కుటుంబానికి మంచి రాజకీయ నేపథ్యముంది. భైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తాత భైరెడ్డి శేషసేనారెడ్డి మాజీ మంత్రిగా నందికొట్కూరు నియోజకవర్గంలో భైరెడ్డి బ్రాండ్‌ను అప్పట్లోనే క్రియేట్ చేశారు? తండ్రి జాడలోనే ముగ్గురు సంతానంలో ఒకరైన భైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టీడీపీలో ఫైర్‌బ్రాండ్‌గా ఫోకస్ అయ్యారు. ప్రత్యేక రాయలసీమ నినాదంతో కొంత కాలం హడావుడి చేసిన భైరెడ్డి రాజశేఖర్ తిరిగి టీడీపీలో చేరి తన కుమార్తెను ఎంపీగా గెలిపించుకుని మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చారు.తన పెద్ద నాన్న భైరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో తిరిగి రాజకీయం నేర్చుకున్న భైరెడ్డి సిద్ధార్థరెడ్డి.. తర్వాత ఆయన్ని చులకన చేస్తూ మాట్లాడి వైసీపీలో చేరి భైరెడ్డి ఫ్యామిలీలో మరో యూత్ లీడర్ అనిపించుకున్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ పార్టీ నుంచి ఆర్థర్ ఎమ్మెల్యే గా గెలిచారు. ఆ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన జగన్ భైరెడ్డిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని చేసిన వ్యాఖ్యలతో ఒక్క సారిగా అతనికి హైప్ వచ్చింది. ఇక అప్పటి నుంచి సోషల్ మీడియాలో ప్రత్యర్థులను టార్గెట్ చేస్తూ ఫాలోయర్స్‌ను పెంచుకున్నారు. అలాగే నందికొట్కూరులో అర్థర్ ఎమ్మెల్యేగా ఉన్నా తానే ఎమ్మెల్యే అయినట్లు పెత్తనం చేశారు.నందికొట్కూరు నియోజకవర్గం ప్రస్తుతం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గ కావడంతో నందికొట్కూరు నుంచి పోటీ చేయడానికి వీలు లేక ఈసారి ఎలాగైనా తాను ఎమ్మెల్యేగా లేదా ఎంపీగా నైనా పోటీ చేయాలని సిద్ధార్థ కలలు కన్నారు. అయితే ఆయన్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానన్న జగన్ టికెట్ కూడా ఇవ్వలేదు. దాంతో నిరాశ చెందిన జూనియర్ భైరెడ్డి నందికొట్కూరు సెగ్మెంట్‌లోనే రాజకీయం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అర్థర్ తన మాట వినడం లేదని.. ఆయనకు టికెట్ రాకుండా చేసి తన అనుచరుడైన ధారా సుధీర్‌కు టికెట్ ఇప్పించుకున్నారు. తీరా చూస్తే అటు అర్థర్, ఇటు సుధీర్ ఇద్దరికి పొలిటికల్ సినిమా కనపడింది. ఇక అప్పటి నుంచి ఆ సోషల్ మీడియా పులి కనిపించకుండా పోయింది.ఎన్నికల ఫలితాల తర్వాత సిద్ధార్థరెడ్డి నియోజకవర్గంలో ఎక్కడా కనిపించలేదు. మాజీ మంత్రి రోజాతో కలిసి ఆయన శాప్ చైర్మన్‌గా క్రీడా నిధులు పెద్ద ఎత్తున్న దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు ఉన్నాయి. దానిపై రేపోమాపో ఆ ఇద్దరిపై కేసు నమోదు చేస్తారంటున్నారు. ఆ భయంతోనే సిద్ధార్థ హైదరాబాద్‌కు మకాం మార్చేసారంట. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిద్ధార్థ రెడ్డి ఏ కార్యక్రమానికి వెళ్లినా అ ఫోటోలు దిగడం కోసం కుర్ర కారు ఎగబడే వారు. సోషల్ మీడియాలో అంత క్రేజ్ ఉంది ఆయనకి.. అయితే పార్టీ ఓటమి తర్వాత ఆయన సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది.భైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి సోషల్‌మీడియాలో ఉన్న క్రేజ్ చూసే జగన్ అంత ప్రాధాన్యత ఇచ్చారంటారు.. అది చూసుకుని ఆయన తన పెదనాన్ని భైరెడ్డి రాజశేఖరరెడ్డిని చిన్న చూపు చూస్తూ.. వయసైపోయిన ఎక్స్‌పైర్ నేతని విమర్శలు గుప్పించేవారు. ఇప్పుడు చూస్తే సీన్ పూర్తిగా రివర్స్ అయింది. గత అయిదేళ్లు అంత చెలరేగిపోయిన సిద్ధార్థ పొలిటికల్ సీన్ మీద నుంచి మాయమయ్యారు. అయన ఎక్స్‌పైర్ అయిపోయారని విమర్శించిన భైరెడ్డి రాజశేఖరరెడ్డి తిరిగి ఫామ్‌లోకి వచ్చేశారు. ఆయన కుమార్తె శబరి నంద్యాల ఎంపీగా ఘనవిజయం సాధిస్తే.. ఆయన నందికొట్కూరు సహా జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతూ యాక్టివ్ అవుతున్నారు. బళ్లు ఓడలు.. ఓడలు బళ్లు అవ్వడం అంటే ఇదేనేమో.

## జగన్‌ను ఇరికిస్తున్న సజ్జల

**విజయవాడ :** ఏపీలో వైసీపీ అధికారంలో ఉండగా సకల శాఖ మంత్రిగా పేరు తెచ్చుకున్న పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డికి అధికారం కోల్పోయాక మాత్రం చుక్కలు కనిపిస్తున్నాయంట. ప్రభుత్వ సలహాదారుగా ఉన్నప్పుడు ఆయన అన్నీ తానే అన్నట్లు వ్యవహరించారు. అప్పట్లో ఏపీలో రెండు ప్రధాన రాజకీయ దాడులు, సినీ నటి కాదంబరీ జెత్వానీ కేసులు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. వాటిలో సజ్జల పాత్రపై విచారణ కొనసాగుతుంది . ఆ క్రమంలో ఆయన సన్నిహితుల దగ్గర తన బాధలు చెప్పుకుంటూ తెగ బాధ పడిపోతున్నారంట.ఏపీలో రెండు ప్రధాన రాజకీయ దాడులు, సినీ నటి కాదంబరీ జెత్వానీ కేసులు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై సమగ్ర విచారణ అవసరమని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటిని సీఐడీ కు బదిలీ చేసింది. కేసుల్లో నిందితులుగా ఉన్న వారు పరారీలో ఉండటంతో వారు దేశం దాటకుండా లుక్‌ఔట్ నోటీసులు జారీ చేసింది.ముఖ్యంగా టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి , సినీ నటి కాదంబరీ జెత్వానీ కేసుల్లో గత ప్రభుత్వంలో సలహాదారుగా చక్రం తిప్పిన వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పాత్రపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు చేస్తున్నారు. దానిపై ఆయన హైకోర్టును కూడా ఆశ్రయించారు.. అయితే తాజాగా ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి బదలాయించింది. దీంతో పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. ఆ క్రమంలో ఢిల్లీ ఎయిర్ పోర్టులో కనిపించిన సజ్జల రామకృష్ణారెడ్డికి పోలీసులు షాకిచ్చారంట. ఆయనపై లుక్ అవుట్ నోటీసు ఉందని, విదేశాలకు ఆయన వెళ్లే అవకాశం లేదని చెప్పారంట . దీంతో ఆయన తాను విదేశాలకు వెళ్లడం లేదని , హైదరాబాద్ కు వెళ్తున్నట్లు వారికి వివరించి ఫ్లైట్ ఎక్కాల్సి వచ్చిందంట.టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సజ్జలతో పాటు వైసీపీ నేతలు దేవినేని అవినాష్, నందిగం సురేశ్,లేళ్ల అప్పిరెడ్డితో పాటు పలువురికి గతంలోనే పోలీసులు నోటీసులు పంపారు . వీరిలో నందిగం సురేశ్‌ను అరెస్టు కూడా చేశారు. అయితే వారంతా హైకోర్టులో ముందస్తు బెయిల్ కు పిటిషన్లు వేసినా కొందరికి మాత్రమే ఊరట లభించింది. ఇందులో సజ్జలపైనా కఠిన చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేయలేదని తెలుస్తోంది.ఆ క్రమంలో సజ్జల తనను కలిసిన వారి దగ్గర తెగ ఇదైపోతున్నారంట . తాను ఏమన్నా మంత్రిగా పనిచేసానా, ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నానా.. కేవలం సలహాదారుగా నియమిస్తే ఆ పని చేసుకున్నానని.. ఇప్పుడు అన్ని కేసులు తనకు చుట్టుకుంటున్నాయని వాపోతున్నారంట. ప్రభుత్వ సలహాదారుగా జగన్ ఆదేశించిన అంశాలపై మీడియా ముందుకొచ్చి మాట్లాడేవాడినని, అంతే కాని విధాన నిర్ణయాలు, పార్టీ నేతల వ్యవహారాలతో తనకు సంబంధం ఏముందని ఫీల్ అవుతున్నారంటవాస్తవానికి జర్నలిస్ట్ బేక్ గ్రౌండ్ ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి గత ప్రభుత్వ హాయంలో జగన్ తర్వాత జగన్ స్థాయిలో ఫోకస్ అయ్యారు . జగన్ తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక సజ్జల పాత్ర ఉండేదంటారు . ప్రతి మంత్రిత్వ శాఖకు సంబంధించి ఆయనే ప్రెస్ మీట్ పెడుతుండేవారు . ప్రభుత్వంతో పాటు పార్టీ నిర్ణయాల్లో ఆయన ప్రమేయం ఉండేదంట. ఆఖరికి మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కూడా సజ్జల మాటే చెల్లుబాటైందన్న టాక్ ఉంది .నటి కాదంబరి జత్వానీ కేసులో తెర వెనుక కథంతా నడిపించింది సజ్జలే అన్న ఆరోపణలున్నాయి. ఆ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ లు అడ్డంగా బుక్కైపోయారు. పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించి మరీ వారి చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారు. జత్వానీని అరెస్టు చేసి, ముంబై నుంచీ తీసుకురావడం వరకూ ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణాతాతా, విశాల్ గున్నీలు.. పోలీసుల్లా కాకుండా ప్రొఫెషనల్ కిడ్నాపర్లుగా వ్యవహరించారని తేలింది. విశాల్ గున్నీ ఇచ్చిన వాంగ్మూలంతో.. ఆ కథంతా నడిపించింది సకల శాఖల మంత్రిగా చక్రం తిప్పిన సజ్జల రామకృష్ణారెడ్డి అన్నది స్పష్టమైంది.దాంతో పాటు టీడీపీ సెంట్రల్ ఆఫీసుపై దాడి, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లో సజ్జల పాత్రపై విచారణ కొనసాగుతుంది.

ఆ క్రమంలో ఆయన విదేశాలకు పారిపోకుండా లుక్ అవుట్ నోటీసు జారీ అయిందంటున్నారు. ఆ విషయం బయటకు పొక్కకపోయినా.. ఢిల్లీలో పోలీసులు అడ్డుకున్నారని, ప్రభుత్వం వైసీపీ వారిని అన్యాయం వేధిస్తుందని వైసీపీ మీడియా ఆరోపించడంతో సజ్జలకు లుక్ అవుట్ నోటీసు జారీ అయిన విషయం వెలుగు చూసింది. ఇప్పుడు దానిపై కూడా ఆయన తెగ బాధ పడిపోతున్నారంట. సొంత మీడియానే తనను బదనాం చేసిందని కనిపించిన ప్రతివారి దగ్గర గోడు వెల్లబోసుకున్నారంట.

## మంత్రి ఆదేశాలు బేఖాతర్

### - రవాణా శాఖలో రగడ...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతుల వ్యవహారంలో వివాదం కొనసాగుతుండగానే రవాణా శాఖ కమిషనర్ గత నెలలో జారీ చేసిన ఉత్తర్వులు వివాదాస్పదంగా మారాయి. ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సున్నితమైన అంశంలో కమిషషనర్ ఏకపక్ష నిర్ణయంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో కలకలం రేగింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ల విషయంలో ఇప్పటికే వివాదం నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఈ విషయంలో కమిటీ రిపోర్ట్‌కు అమోద ముద్ర వేసేందుకు జరిగిన ప్రయత్నాలు ఎన్నికల సంఘం జోక్యంతో ఆగిపోయాయి. పదోన్నతుల్లో రిజర్వేషన్ల అంశాన్ని పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ ఆఫీసర్స్ కమిటీని నియమించింది. ఈ కమిటీ తుది నివేదికను సమర్పించాల్సి ఉంది.పదోన్నతుల్లో జరుగుతున్న ఇబ్బందులపై ఎస్సీ ఎస్టీ సంఘాలు పెద్ద ఎత్తున అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలు, అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. రిజర్వేషన్ల విషయంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్నిప్రభుత్వ శాఖలు విధిగా అమలు చేయాల్సి ఉంటుంది.ఈ క్రమంలో రవాణా శాఖలో ఉద్యోగులకు సొంతంగా విధి విధానాలు రూపొందిస్తూ కొత్త పాలసీని ప్రవేశపెట్టడం వివాదాస్పదంగా మారింది. కోర్ట్ కేసులను సైతం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా మాత్రమే పరిష్కరించాల్సి ఉన్నా ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, జాయింట్ కమిషనర్ రమణశ్రీ కొత్త పాలసీని రూపొందించాలని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ వివాదం సిఎంఓకు చేరిది. ఆ తర్వాత ఆగమేఘాలపై సీనియారిటీ ఖరారు చేస్తూ అర్థరాత్రి ఉత్తర్వులు జారీ కావడంతో వివాదం తలెత్తింది. ఈ మొత్తం వ్యవహారంలో మంత్రికి తెలియకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా ఉత్తర్వులు జారీ చేయడంతో ఉద్యోగులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది.ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆదేశాలపై రవాణా మంత్రి వివరణ కోరే ప్రయత్నం చేసినా కమిషనర్ సహకరిచకపోవడం, ఆ శాఖ కార్యదర్శి పట్టనట్టు వ్యవహరించడంతె వివాదం తీవ్రమైంది. జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ బదిలీను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో మంత్రి తన పదవికి రాజీనామా చేస్తానని కమిషనర్‌ను హెచ్చరించినట్టు ఉద్యోగులు చెబుతున్నారు. ప్రభుత్వానికి నష్టం కలిగించేలా ఉద్యోగు?ల వివాదంలో ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నారని అన్ని శాఖలకు ఉమ్మడి పాలసీ ఏర్పాటు చేయాల్సి ఉండగా రవాణా శాఖలో ప్రత్యేక నిబంధనలు ఏర్పాటు చేయడాన్ని తప్పు పడుతున్నారు.ఐఏఎస్ ఆఫీసర్స్ కమిటీ నివేదిక పెండింగ్ లో ఉండగానే క్యాచ్ అప్ రూల్ ని అమలు చేస్తూ వివిధ క్యాడర్ లలో సీనియారిటీని రివైజ్ చేస్తున్నారని ఉద్యోగ సంఘాలు సిఎంఓ కార్యదర్శులకు ఫిర్యాదు చేశాయి. ముఖ్యమంత్రి కార్యదర్శుల సమస్యను వివరించినా, కమిషనర్ ఖాతరు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. రవాణా శాఖలో అన్ని క్యాడర్ లలో సీనియారిటీ ని రివైజ్ చేస్తూ దసరా పండుగ రోజు ఉత్తర్వులు జారీ చేయడంపై మండి పడుతున్నానారు.సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇచ్చిన ఉత్తర్వులు పాటించడం తప్ప కమిషనర్ కు స్వయంగా నిర్ణయం తీసుకునే అధికారాలు లేవని చెప్పినా, తనకు లేని అధికారాలను ఆపాదించుకుని ఆదేశాలు జారీ చేస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌పై చర్యలు తీసుకోకపోతే చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తామని ఎస్సీ ఎస్టీ ఉద్యోగ, దళిత సంఘాలు ప్రకటించాయి

## తిరుపతిలోనే స్కిల్ యూనివర్శిటీ

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ యువత కోసం చంద్రబాబు ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతోంది. ఈ వర్శిటీనీ రాష్ట్రంలోని ఏ జిల్లాలో ఏర్పాటు చేస్తే బావుంటుందనే కసరత్తు చేస్తోంది. అయితే స్కిల్ యూనివర్శిటీని తిరుపతిలో ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. తిరుపతి జల్లా ఏర్పేడు మండలం కొబాక దగ్గర 50 ఎకరాల స్థలంలో వర్శిటీని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నారట. అలాగే ఈ యూనివర్శిటీకి వర్సిటీకి ఛైర్మన్‌గా వ్యాపారవేత్తలను నియమించాలనే ఆలోచనలో ఉన్నారట.గత ప్రభుత్వం స్కిల్ వర్సిటీ కోసం 50 ఎకరాలు కేటాయించింది.. కానీ అక్కడ ఎలాంటి నిర్మాణాలూ జరగలేదు. అందుకే ఏర్పేడు దగ్గర భూములు అందుబాటులో ఉండటంతో.. అక్కడ ఏర్పాటు చేయాలని నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ నిర్ణయించినట్ల తెలుస్తోంది. ఈ స్కిల్ వర్శిటీకి ప్రముఖ వ్యాపారవేత్తలను ఛైర్మన్, కో ఛైర్మన్‌లుగా నియమిస్తే ఉపయోగకరంగా ఉంటుందని.. పరిశ్రమల ద్వారా విద్యా ప్రణాళిక రూపకల్పన, యువతకు అవసరమైన శిక్షణ అందించాలని ఆలోచన చేస్తున్నారట. ఈ స్కిల్ యూనివర్శిటీలకు అనుబంధంగా.. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున స్కిల్ కాలేజీలను కూడా అనుసంధానం చేయాలని భావిస్తున్నారు. ఈ వర్శిటీ, అనుబంధ కాలేజీల ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ, చదువుకుంటున్న యువతకు శిక్షణ ఇవ్వనున్నారు.ఈ స్కిల్ యూనివర్శిటీ ద్వారా.. రాష్ట్రంలో మెగా పరిశ్రమల సొంత క్యాంపస్‌లు, మధ్యతరహా, చిన్న పరిశ్రమల నైపుణ్య శిక్షణ కేంద్రాలను భారీగా పెంచాలని ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా ఈ స్కిల్ శిక్షణ కేంద్రాలు 55 వరకు ఉండగా.. వాటిని 155కు పెంచబోతున్నారు. ఆయా పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. అలాగే ఉపాధి అవకాశాలకు తగిన విధంగా కూడా శిక్షణ ఇస్తారు. అంతేకాదు ఇంటర్మీడియట్‌లోపు విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతకూ కూడా వారికి తగిన విధంగా శిక్షణ ఇవ్వనున్నారు. వీరికి ఉత్పత్తి, సేవల రంగాల్లో శిక్షణ ఇస్తారు. అలాగే రాష్ట్రంలో నైపుణ్య గణన పూర్తయ్యాకి.. ఆ నివేదకల్ని పరిశీలించనుంది

## తుఫాన్ భయం...భయం..

**నెల్లూరు :**తుపాను హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు ఈ తుపాను కారణంగా బాగా ఎఫెక్ట్ అవుతుందని వాతావరణ శాఖ తెలిపింది. బలమైన ఈదురుగాలులతో పాటు భారీ వర్షాలు.. అంటే కుండపోత వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పదిహేను రోజుల్లో కురవాల్సిన వర్షం ఒక్క గంటలో కురిసే అవకాశముందని తెలిపింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నెల్లూరు - చెన్నై మధ్య తుపాను తీరం దాటనుండటంతో బలమైన ఈదురుగాలులతో పాటు భారీ వర్షం కురుస్తుందని తెలపడంతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ముందస్తు చర్యలు ప్రారంభించారు. శ్రీవారి మెట్లను ఈరోజు రాత్రి నుంచి మూసివేస్తున్నారు. నడక మార్గం నుంచి భక్తులు ఎవరూ ఈరోజు రాత్రి నుంచి భక్తులు ఎవరూ రాకుండా నిషేధం విధించారు. అలాగే శిలాతోరణం, పాపవినాశనం వంటి ప్రాంతాల్లో కూడా ఎవరినీ అనుమతించడం లేదు. వాటిని మూసివేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్ణయం తీసుకున్నారు. భారీ వర్షాలకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు టీటీడీ ఈవో శ్యామల రావు ప్రకటించారు. తిరుమలకు వచ్చే భక్తులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడే అవకాశముందని వాటినుంచి భక్తులు తమకు తామే కాపాడుకోవాలని ఆయన కోరారు.జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను అధికారులు ప్రకటించారు.



# చిత్రసీమ అండతోనే ధైర్యంగా నిలబడ్డా

## - కొండా సురేఖ వ్యాఖ్యలపై మరోమారు స్పందించిన సమంత

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సమంత మరోసారి స్పందించారు. తన వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడారు. ఇటీవల చర్చనీయాంశమైన కొండా సురేఖ వ్యాఖ్యల గురించి ప్రస్తావించగా.... సమంత ఈవిధంగా స్పందించారు. 'ఈరోజు ఇక్కడ కూర్చోవడానికి ఎంతోమంది మద్దతు కారణం. చిత్రసీమకు చెందిన ప్రముఖుల ప్రేమ, నాపై వారికి ఉన్న నమ్మకమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. వారు నాలో ధైర్యం నింపారు. కష్టాలను ఎదుర్కోవడంలో వారి మద్దతు నాకెంతో సాయపడింది. వారు నా పక్షాన నిలవకపోతే కొన్ని పరిస్థితులను అధిగమించేందుకు చాలా సమయం పట్టేది. నా చుట్టూ ఉన్నవారి నమ్మకం వల్లే సమస్యలను ఎదుర్కోగలిగాను' అని అన్నారు. ఆన్‌లైన్ ట్రోలింగ్‌లపై సమంత స్పందిస్తూ.. అలాంటి వాటి గురించి ఎక్కువ ఆలోచించను అని అన్నారు. 'ద్వేషపూరిత సందేశాలను స్వీకరించినప్పుడు వాటి ప్రభావం నాపై పడకుండా చూసుకుంటాను. దాన్ని పంపిన వారు కూడా అలాంటి బాధనే అనుభవించారేమో అని ఆలోచిస్తాను' అని తెలిపారు. ఇక తన అనారోగ్య కారణం వల్ల 'సిటాడెల్: హనీ బన్నీ'ను తిరస్కరించాలని భావించినట్లు సమంత చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో ఆమె స్పై ఏజెంట్‌గా నటించారు. దీని గురించి మాట్లాడుతూ.. దర్శకులు నన్ను ఈ సిరీస్ కోసం సంప్రదించగానే నేను చేయలేనని చెప్పాను. ఈ పాత్రను చేయగలనని నిజంగా అనుకోలేదు. దానికి సరిపోయే నలుగురు హీరోయిన్ల పేర్లను కూడా రాజ్ అండ్ డీకే కు సిఫార్సు చేశాను. వాళ్లు అయితే ఈ పాత్రకు కచ్చితంగా న్యాయం చేయగలరని చెప్పాను. నేను చేయలేనని వేడుకున్నా. అయినా వాళ్లు పట్టుబట్టి నాకోసం వేచిచూశారు. ఇప్పుడు సిరీస్ పూర్తయ్యాక ఇంత గొప్ప పాత్ర ఇచ్చిన దర్శకులకు థ్యాంక్స్ చెప్పాను. మరొకరిని తీసుకోకుండా నాతో చేయడం నా అదృష్టంగా భావించానని చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన 'సిటాడెల్: హనీ బన్నీ'లో సమంత, వరుణ్ ధావన్‌లు ప్రధానపాత్రల్లో నటించారు. నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సిరీస్ అందుబాటులో ఉండనుంది.




## త్వరలోనే పట్టాలకెక్కనున్న ఓజి

అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ సినిమాలు ఒకదానివెంట మరొకటి వరుసగా పునః ప్రారంభం అవుతున్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రీకరణ ఇప్పటికే ఊపందుకుంది. విజయవాడలో కీలక సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు.

త్వరలోనే 'ఓజీ' సెట్‌లోకీ అడుగు పెట్టనున్నారు పవన్‌కల్యాణ్. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న 'ఓజీ' చిత్రీకరణని పునః ప్రారంభించినట్టు నిర్మాణ సంస్థ ప్రకటించింది. రామోజీ ఫిల్మ్‌సిటీలో కథానాయకుడు లేని కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు.

'హరిహర వీర మల్లు' పూర్తయిన తర్వాత, పవన్‌కల్యాణ్ 'ఓజీ' సెట్లోకి అడుగు పెట్టనున్నారు. ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎన్నికల కారణంగా గతేడాది వీటి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. వీటితోపాటు 'ఉస్తాద్ భగత్‌సింగ్' కూడా పూర్తి చేయాల్సి ఉంది పవన్. ఆయన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మధ్యలో సినిమాలకి సమయం కేటాయిస్తున్నారు.

# బాహుబలి -3 ఉంటుంది

## - తమిళనిర్మాత కె.ఈ జ్ఞానవేల్ ఆసక్తికర వ్యాఖ్యలు

బాహుబలి -3' గురించి తమిళనిర్మాత కె.ఈ జ్ఞానవేల్ రాజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా సత్తాచాటిన ఈ చిత్రం తమిళ వెర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా రెండు భాగాలు సక్సెస్ సాధించి భారీ వసూళ్లు రాబట్టడంతో అభిమానులు పార్ట్ 3 కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా కేఈ జ్ఞానవేల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీనిపై ఆసక్తికర కామెంట్ చేశారు. 'కంగువా' సీక్వెన్స్‌ల మధ్య గ్యాప్‌ను సమర్థిస్తూ 'బాహుబలి 3' ప్రస్తావనను తీసుకొచ్చారు. 'కంగువా' ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. 'గత వారం బాహుబలి మేకర్స్‌తో చర్చించాను. పార్ట్ 3 ప్లాన్ చేసే పనిలో ఉన్నారు. దానికంటే ముందు రెండు సినిమాలు ఉన్నాయి. వాటి తర్వాతే 'కల్కి 2', 'సలార్ 2' రిలీజ్ అవుతాయి' అని అన్నారు. దీంతో ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.

'బాహుబలి-3' కోసం వెయిటింగ్ అంటూ ప్రభాస్ ఫ్యాన్ సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారు. గతంలో కూడా రాజమౌళి ఒక సందర్భం లో బాహుబలి-3' గురించి మాట్లాడారు. దీని మూడో భాగం ఉంటుంది. 'బాహుబలి' చుట్టూ జరిగే ఎన్నో సంఘటనలు ఈసారి మీకు చూపించనున్నాం. దీనికి సంబంధించిన వర్క్ చేస్తున్నాం. మా నిర్మాత శోభు యార్లగడ్డ కూడా ఆసక్తిగా ఉన్నారు. అయితే ఈ సినిమా రావడానికి కాస్త సమయం పట్టొచ్చు. కానీ 'బాహుబలి' రాజ్యం నుంచి ఆసక్తికర వార్త అయితే కచ్చితంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి..మహేశ్ సినిమాతో 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం చేయబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు, ఫొటో షూట్‌లు జరుగుతున్నాయి. అమెజాన్ అడవుల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ చిత్రంలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లోనూ ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.



# డియర్ స్టూడెంట్స్'తో వస్తున్న నయనతార

లేడీ సూపర్‌స్టార్ నయనతార వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'టెస్ట్ , 'మన్నాన్‌గట్టి 1960' చిత్రాలు పూర్తి చేసిన ఆమె ప్రస్తుతం 'డియర్ స్టూడెంట్స్'తో సినిమాతో బిజీ కానుంది. ఇటీవల చిత్ర బృందం ఆమెను సెట్‌లోకి ఆహ్వానించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నయన్ ఓ ఫొటో షేర్ చేశారు. కాలేజీ స్టూడెంట్స్ చుట్టూ తిరిగే ఈ వినోదాత్మక చిత్రాన్ని సందీప్ కుమార్, జార్జ్ ఫిలిప్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. నివిన్ పౌలీ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'లవ్ యాక్షన్ డ్రామా' చిత్రం తర్వాత నివిన్, నయన జంటగా నటిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో నయన విద్యా రుద్రన్ అనే టీచర్‌గా కనిపించనున్నటు సమాచారం. ప్రస్తుతం నయన జాబితాలో 'అమ్మోరు 2', 'తని ఒరువన్ 2' చిత్రాలున్నాయి.గతేడాది జవాన్, ఇరైవన్, అన్నపూర్ణ చిత్రాలతో అలరించారు నయన్.



# సంక్రాంతికి మారిన గేమ్‌ఛేంజర్

## - డిసెంబర్‌పై కన్నేసిన పలు సినిమాలు





సినిమాల విడుదలకు పండుగలే మెయిన్ టా÷-గ్గ÷ట్. సంవత్సరం సెకెండాఫ్‌లో దసరా, దీపావళి ముఖ్య పండుగలు. వాటిని టార్గెట్ చేసుకుని మేకర్స్ సినిమాల విడుదల ప్లాన్ చేసుకుంటారు. ఈ రెండు పండుగల తర్వాత ఓ మాదిరి చిత్రాలు విడుదలవుతాయి కానీ పెద్ద చిత్రాలను విడుదల చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. ఇకపోతే జనవరి ప్రారంభం, సంక్రాంతికి సినిమాలను భారీగా ప్లాన్ చేస్తారు. అందుకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితి ఉంది. డిసెంబరులోనూ పెద్ద సినిమాలు క్యూ కడుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో క్రేజీ సినిమాలు రాబోతున్నాయి. ముఖ్యంగా డిసెంబరుపై చాలా సినిమాల గురి ఉంది. డిసెంబరు 6న 'పుష్ప 2' విడుదలకు సిద్ధమైంది. 20న 'గేమ్ ఛేంజర్' విడుదల అనుకున్నారు. కానీ వాయిదా పడింది. ఆ చిత్రం సంక్రాంతి బరిలో ఉంది. అలా గేమ్ ఛేంజర్ వాయిదా పడిందో, ఆ డేట్ పై మిగిలిన నిర్మాతలు కన్నేశారు. నాగచైతన్య 'తండేల్'ని డిసెంబరు 20న విడుదల చేయాలన్నది ఓ ప్లాన్. అయితే దీనిపై అల్లు అరవింద్ ఇంకా సరైన నిర్ణయం తీసుకోలేదు. డిసెంబరు 20న నితిన్ 'రాబిన్ హుడ్' విడుదల చేసే ఆలోచనలో ఉంది చిత్రబృందం. ఇంద్రగంటి మోహనకృష్ణ, పియదర్శి కాంబినేషన్‌లో 'సారంగపాణి' అనే ఓ సినిమా రెడీ అవుతోంది. ఈ సినిమాను డిసెంబరు 20న విడుదల చేయాలని చూస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా ఇదే డేట్‌ని ఫిక్స్ చేసింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమా రూపుదిద్దుకొంది. డిసెంబరు 21న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని చిత్రబృందం ప్రకటించేసింది. అంతే కాదు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'ను డిసెంబరు 20 లేదా 21న విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు. ఆగస్టు 15, వినాయక చవితి, దసరాకి చాల సినిమాలే విడుదలయ్యాయి. అయితే ఏదీ ఆశించిన రీతిలో వసూళ్లు తీసుకురాలేకపోయాయి.

# ప్రదీప్ తాజా చిత్రం

## - అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి.. హీరోగా మారిన వారి జాబితాలో ముందు వరుసలో ఉంటాడు ప్రదీప్ మాచిరాజు. 30 రోజుల్లో ప్రేమించటం ఎలా? సినిమాతో హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు ప్రదీప్. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రదీప్‌కు హీరోగా మంచి మార్కులే పడ్డాయి. చాలా రోజుల తర్వాత రెండో సినిమాను ప్రకటించేశాడు ఈ స్టార్ యాంకర్. ప్రదీప్ ఈ సారి పవన్ కల్యాణ్ సినిమా టైటిల్‌పైనే కన్నేశాడు.

ప్రదీప్ నటిస్తోన్న తాజా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. హీరోయిన్లు ఒకరినొకరు చూసుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ నెట్టింటిని షేక్ చేస్తోంది. ఓ వైపు అందమైన ఊరు, మరోవైపు ఆయుధాలు చేత బట్టిన గ్రామస్థులు, క్లాస్ రూంలో ప్రదీప్, ఇంట్లో హీరోయిన్ కనిపిస్తున్న విజువల్స్‌తో కట్ చేసిన మోషన్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ప్రేమ కథ నేపథ్యంలో ఉండబోతుందని హింట్ ఇచ్చేసినట్టు మోషన్ పోస్టర్ చెబుతుండగా.. మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. మోంక్స్ అండ్ మంకీస్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానిక ఇఫ రాధన్ సంగీతం అందిస్తున్నాడు. నితిన్ భరత్ స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహిస్తున్నారు.



# మూడు విభాగాలుగా అమరావతి నిర్మాణం

**- సీఆర్‌డీఏ భవనంతోనే పనులు పునఃప్రారంభం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతిలో నిర్మాణ పనులు పునః ప్రారంభించి పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన సీఆర్డీఏ 38వ అథారిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతి నిర్మాణానికి సంబంధించిన ఏడు అంశాలకు అథారిటీ ఆమోదం తెలిపింది. నిర్మాణాలు పునః ప్రారంభించిన తర్వాత అన్నింటికీ ఓ కాలపరిమితితో ముందుకెళ్లాలని నిర్ణయించారు.

### సీఆర్డీఏ ఆడిట్ నివేదికలను ఏజీకి ఇచ్చేందుకు ఓకే

సీఆర్డీఏ చట్టం 2014 ప్రకారం అథారిటీ అకౌంట్స్‌ను ఏటా జులై 31లోగా అకౌంటెంట్ జనరల్‌కు ఇవ్వాలి. 2014 నుంచి 2017 సంబంధించిన రిపోర్ట్‌లను 2018లోనే ఏజీకి సమర్పించారు. 2017-18 నుంచి ఆడిటింగ్ జరగలేదు. 2017-18, 2018-19, 2019-20, 2020-21 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఆడిట్ రిపోర్ట్ ఏజీ ఇవ్వాలని తీర్మానం చేశారు.

### పర్యావరణ సామాజిక నిర్వహణ యూనిట్ ఏర్పాటు

అమరావతి నిర్మాణంలో భాగంగా చేపట్టే నిర్మాణాలకు సామాజిక, పర్యావరణ అనుమతులు అవసరం అవుతాయి. కేంద్ర,రాష్ట్ర, స్థానిక సంస్థల నుంచి అనుమతులు తీసుకోవాలి. ప్రపంచ బ్యాంకు,ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులు వస్తున్నందన ప్రతి విషయంలో జాగ్రత్త తీసుకోవాల్సి ఉంటుంది. ఈ అనుమతులు త్వరగా వచ్చేందుకు ప్రత్యేకంగా ఎన్విరాన్ మెంటల్ అండ్ సోషల్ మేనేజ్ మెంట్ యూనిట్ ఏర్పాటు చేయాలని డిసైడ్ అయింది.

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాలకు కొత్త టెండర్లు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాల పాత టెండర్ రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని నిర్ణయించింది. 524.70 కోట్లు ఖర్చు చేస్తే పెండింగ్ పనులు పూర్తి అవుతాయని తెలిపింది. ఈ భవనాల నిర్మాణాన్ని సీడ్ యాక్సిస్ రోడ్డు, ఈ3- ఎన్11, ఈ3-ఎన్12 జంక్షన్ సమీపంలో 2017లో ప్రారంభించారు. అప్పట్లో ఎన్ సీ సీ సంస్థ ఈ కాంట్రాక్ట్ దక్కించుకుంది. 15.65 ఎకరాల విస్తీర్ణంలో స్టిల్ట్ ప్లస్ 12 అంతస్తులతో మొత్తం 18 టవర్లలో 432 ఫ్లాట్ల నిర్మాణం 444 కోట్లతో ప్రారంభించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ఇంటీరియర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, హెచ్వీఏసి, ఎంఈపిఎఫ్, ఐసిటి వర్క్స్ పెండింగ్‌లో ఉన్నాయి. డిజైన్, బిల్డ్, ఐటెమ్ రేట్ కాంట్రాక్ట్ సిస్టమ్‌పై టెండర్లు పలువనున్నారు. రెండు మూడు రోజుల్లో టెండర్ పిలిచి 20 రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటారు.

### ఏపీసీఆర్డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ పనుల టెండర్ ఖరారు

సీడ్ యాక్సిస్ రోడ్, ఈ3-ఎన్11 జంక్షన్ వద్ద సీఆర్డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. మొత్తం 3.62 ఎకరాల విస్తీర్ణంలో జీ ప్లస్ 7 భవనాన్ని 2 లక్షల 42వేల 481చదరపు అడుగుల విస్తీర్ణంలో పనులు స్టార్ట్ చేశారు. అదనంగా పార్కింగ్,ల్యాండ్ స్కేపింగ్ 2.51 ఎకరాల విస్తీర్ణం ఉంది. ఇప్పటికి 61.48 కోట్లు ఖర్చు పెట్టారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ సిస్టమ్స్, ఇతర వర్క్స్ బ్యాలెన్స్ ఉన్నాయి. వాటిని పూర్తి చేసేందుకు 160 కోట్లు పెట్టాలి. దీనికి టెండర్లు పిలిస్తే నాలుగు కంపెనీలు పోటీ పడ్డాయి. పోటీలో %వా%1గా నిలిచిన హైదరాబాద్‌కు చెందిన కేపీసీ ప్రాజెక్ట్స్‌కు పనుల అప్పగించబోతున్నారు. నాలుగైదు రోజుల్లో పనులు స్టార్ట్ అవుతాయి

### అమరావతి కేపిటల్ సిటీ అభివృద్ధికి 15 వేల కోట్ల సాయం

అమరావతి నిర్మాణంలో 3 కీలక విభాగాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఒకటి అమరాతి ప్రభుత్వ సముదాయం, రెండోది ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మౌలిక సదుపాయాలు, మూడోది ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్. మొత్తం రెండు దశల్లో అభివృద్ధి పనుల పూర్తికి అంచనాలు సిద్ధం చేశారు. మొత్తం 15 వేల కోట్లు ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ నుంచి తీసుకుంటారు. ట్రంక్ ఇన్ ఫ్రా పనుల కోసం డీపీఆర్ తయారీకి కన్సల్టెంట్ నియమించనున్నారు. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులన్నీ అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏడీసి)చూస్తోంది. ఇందులో కేపిటల్ సిటీలో 34 రోడ్లు, మురికినీటి కాలువలు, నీటిసరఫరా నెట్ వర్క్‌లు ఉన్నారు. వీటితోపాటు పవర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, వరద నివారణ పనులు, పాలవాగు, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్, శాఖమూరు, నీరుకొండ,కృష్ణయ్యపాలెం రిజర్వాయర్‌ల విస్తరణ కూడా దీని కిందికే వస్తుంది. ఐదేళ్లగా అమరావతి పనులు నిలిచిపోవడంతో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు టెక్నికల్ స్టడీ చేస్తారు. దీని టెండర్లను ఆర్వీ అసోసియేట్స్ సంస్థ ఎల్ వన్‌గా నిలిచి టెండర్ దక్కించుకుంది. వివిధ పనుల ప్రస్తుత పరిస్థితి, పెండింగ్ పనుల ఖర్చులను అంచనా వేస్తుందీ సంస్థ. వరద పనులు కోసం టెండర్ డాక్యుమెంట్‌ల రూపకల్పన వంటి అంశాలతో డీపీఆర్ సిద్ధం చేయనుంది.

### అమరావతిలో బ్లూ మాస్టర్ ప్లాన్ డీపీఆర్ తయారీకి కన్సల్టెంట్

2015 వరకూ అందుబాటులో ఉన్న వర్షపాతం డేటా ఆధారంగా అమరావతిలో వరద నివారణ పనుల కోసం బ్లూ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. 2015 నుంచి 2024 వరకూ ఉన్న వర్షపాతం డేటాతో అప్ డేట్ చేయాల్సి ఉంది. వైకుంఠపురం వద్ద 5650 క్యూసెక్కుల నీటిని పంప్ చేసేలా పంపింగ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలి. రెండో దశ డీపీఆర్ తయారీకి సలహాదారును నియమించేందుకు సీఆర్డీ అథారిటీ ఓకే చెప్పింది.

# కొమురం భీమ్ పోరాటమే మనకు రక్ష

**- ఆయనే లేకుంటే ఇంత స్వేచ్ఛ దక్కేది కాదు**

**- భీమ్ వర్ధంతి సభలో మంత్రి సీతక్క**

**కొమురం భీం (ప్రశ్న న్యూస్):** ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొమురం భీం అని.. ఆయన లేకపోతే ఇవాళ మనం ఉండకపోయేవాళ్లమని మంత్రి సీతక్క అన్నారు. కెరమెరి మండలం జోడేఘాట్‌లో కొమురం భీం 84వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య
అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ.. కొమురం భీం పోరాటంతోనే ఆదివాసీలకు హక్కులు సిద్ధించాయని కొనియాడారు. కొమురం భీం పోరాట స్ఫూర్తితో సాగిన పోరాటం వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తు చేశారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ సానుకూలంగా ఉన్నారని సీతక్క తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లక్ష 60 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. మరోవైపు ఫారెస్ట్ అధికారులకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. పోడు భూముల విషయంలో అత్యుత్సాహం చూపించొద్దని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ప్రజలపై దౌర్జన్యం చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కొమురం భీం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్న సీతక్క.. ఇక్కడ రోడ్లు, ఇండ్లు, హాస్టల్‌ల అభివృద్ధికి మేము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక రెడీ చేసి ఇవ్వాలని కలెక్టర్ మంత్రి సీతక్క ఆదేశించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి జోడే ఘాట్ వస్తారని.. జోడేఘాట్ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని.. అధికారులకు మీ సమాచారం ఇవ్వాలని.. సబ్ క్యాస్ట్ చెప్పుకోవాలని ఆదివాసీలకు సూచించారు. ఆడవాళ్ళ జోలికి వస్తే ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని.. మేం వెంటే ఉంటామని భరోసా కల్పించారు. ఇది మీ ప్రభుత్వం.. మీ మనుషులమని అన్నారు.

# రెసిడెన్షియల్‌ను కమర్షియల్‌గా మారుస్తున్న అధికారులు.?

**- జిహెచ్ఎంసి అధికారులు కాస్తా రాజకీయ నాయకుల మారారా?**

**- అధికారుల నిర్లక్ష్యమా.? అక్రమ నిర్మాణదారుల తెగింపా.?**

**- టౌన్ ప్లానింగ్ అధికారులు కుమ్మక్కై జిహెచ్ఎంసి కి భారీగా గండి.?**

**- కాలనీ వాసుల ఆవేదన పట్టించుకునే వారే లేరు**





**కాప్రా( ప్రశ్న న్యూస్)** కొంతమంది ప్రభుత్వ అధికారులు రిటైర్మెంట్ క దగ్గరలో ఉన్నప్పుడుకా ఈ రెండు మూడు సంవత్సరాలు అయిన నీతి నిజాయితీగా ఉద్యోగం నిర్వహిస్తూ ప్రభుత్వానికి లాభాలు వచ్చే విధంగా చేయాలి అనుకుంటారు. ఇక మరి కొంతమంది అధికారులు ఇంకా రెండు మూడు సంవత్సరాలే కదా ఉన్న కాడికి దోచుకుందాం అన్నట్లుగా మారారు అదే భాగంగా కాప్రా సర్కిల్ పరిధిలో ఓ అధికారి రిటర్మెంట్ కు దగ్గర్లో ఉండి అవినీతి అక్రమాలే ఆయన లక్ష్యంగా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ అందిన కాడికి దండుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అధికారి కి ఇంత అవినీతి అన్నట్లుగా మారారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ అధికారి నిర్లక్ష్యంతో కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రజలు మండిపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారు ప్రభుత్వానికి పని చేస్తున్నారా లేదా అక్రమ నిర్మాణదారులకు పని చేస్తున్నారా అని ప్రజలు వ్యంగ్యంగా ప్రభుత్వ అధికారులను దూషిస్తున్నారు. ఇందుకు కారణం వారు చేసే రాజకీయం ఇందుకు నిదర్శనం కాప్రా హై టెన్షన్ ప్రధాన రహదారిలో రెసిడెన్షియల్ ఏరియాలో వెలసిన భారీ కమర్షియల్ అక్రమ నిర్మాణాలే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెసిడెన్షియల్ ఏరియాలో కమర్షియల్ స్పేస్ లు పెరగడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలు. ప్రధాన రహదారి కావడంతో అనునిత్యం రద్దీగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇదే అధునుగా చూసి కొందరు బిల్డర్లు రెసిడెన్షియల్ లను కమర్షియల్ గా మార్చేస్తూ మరింత రద్దీ గా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. రాధిక నుండి సాకేటు వెళ్లే ప్రధాన రహదారి ప్రజలు అనునిత్యం షాపింగ్ చేస్తూ ఉంటారు ప్రధాన స్కూల్లో ఇక్కడే ఉన్నాయి దీంతో రెసిడెన్షియల్ ఏరియాలోని కొందరు బడా బాబులు రెసిడెన్షియల్ ని కమర్షియల్ గా మార్చేస్తున్నారు ఇందుకు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా సహకరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కాలనీ అసోసియేషన్లు సైతం జిహెచ్ఎంసిలో పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు అటువైపు చూడడం లేదు అంటే ఎంత మొత్తంలో లంచాలు అందిపుచ్చుకున్నారో అని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిహెచ్ఎంసి కి ప్రభుత్వానికి భారీ మొత్తంలో గండి కొట్టే ఆక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్న బిల్డర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఏసీపి గిరిరాజ్ చర్యల కన్నా చైర్ లోనే కూర్చోవడంలో పూర్తిగా దృష్టి సారిస్తున్నారనీ టౌన్ ప్లానింగ్ విభాగంలో న్యాక్ ఇంజనీర్లు వారి నైపుణ్యాన్ని ప్రభుత్వం కన్నా అక్రమ నిర్మాణదారులకే వారి మేధాశక్తిని ఉపయోగిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో చైన్ మెన్ ల హవా అంతా ఇంతా కాదు జోనల్ కమిషనర్ కు తక్కువ డిప్యూటీ కమిషనర్ కు ఎక్కువ అన్నట్లుగా ఉంటది ఇక్కడ చైన్ మెన్ ల వ్యవహారం. దీన్నిబట్టి మొత్తం మీద జిహెచ్ఎంసి లో టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా ఒకరికి ఒకరు సహకరిస్తూ అవినీతి సొమ్ముతో మంచిగా జేబులు నింపుకుంటూ ప్రభుత్వ ఆదాయాలకు దర్జాగా గండి కొడుతూ కోటీశ్వరులు అవుతున్నారన్నా విమర్శలు లేకపోలేదు. హైడ్రా అధికారులలాగే జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి అక్రమ నిర్మాణాలు వెలిసే అవకాశాలే ఉండవు కదా అని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. కానీ జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకన్నా ప్రజలకు ఉన్న సంపదను బట్టి వారి నియమ నిబంధనలు వర్తింప చేస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# దీపావళిలోపే తెలంగాణ మంత్రివర్గ విస్తరణ

**- ఆరు పదవులనూ భర్తీ చేసే అవకాశం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కోసం కాంగ్రెస్ పార్టీలో ఆశావహులు పది నెలలుగా ఎదురు చూస్తున్నారు. కేబినెట్‌లో మరో ఆరు బెర్తులు భర్తీ చేయడానికి అవకాశం ఉంటుంది. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత పని తీరును బట్టి భర్తీ చేస్తామని పార్టీ హైకమాండ్ సూచనలు పంపింది. అయితే అనుకున్నన్ని సీట్లు సాధించలేదు. కేవలం ఎనిమిది సీట్లలోనే గెలిచారు. అందుకే మంత్రి వర్గ విస్తరణ ఆలస్యం అయింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రధాన శాఖలకు మంత్రుల కొరత ఉందని పాలనపై ప్రభావం చూపుతున్నందున ఖాళీల భర్తీకి అవకాశం కల్పించాలని హైకమాండ్ ను కోరారు. చివరికి మొత్తం ఆరు సీట్లను భర్తీ చేస్నుకోవడానికి హైకమాండ్ అనుమతి ఇవ్వడంతో ఆయన పేర్లను ఫైనల్ చేయించుకునేందుకు ఓ సారి ఢిల్లీ వెళ్లే అవకాశాలు ఉన్నాయి. సామాజికవర్గాల వారీగా అందరికీ న్యాయం చేయాల్సి ఉండటంతో అన్ని రకాల సమీకరణాలను చూసుకుని తుది జాబితాను సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుత కేబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉరి. రెడ్డి సామాజిక వర్గం నుంచి నలుగురు మంత్రులు ఉన్నారు. బీసీ, ఎస్సీ సామాజికవర్గాల నుంచి ఇద్దరు, ఎస్టీ, కమ్మ, వెలమ సామాజికవర్గాల నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. మైనార్టీ నుంచి ఒకరికి అవకాశం కల్పించాల్సి ఉంది. ప్రస్తుత కేబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి బీఆర్ఎస్ కు నుంచి కాంగ్రెస్ లోకి చేరిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ రేసులో ఆయన కూడా ఉన్నారన్న వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే జిల్లా నుంచి మదన్ మోహన్ తో పాటు సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మొదటి నుంచి మంత్రి పదవి కోసం తీవ్రంగా యత్నిస్తూనే ఉన్నారు.

ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్, ప్రేమ్ సాగర్ రావు ఆశావహుల జాబితాలో ఉన్నారు. వీరిలో ఒకరికి మాత్రమే పదవి దక్కే ఛాన్స్ ఉంది. హైదరాబాద్ నుంచి ఒకరికి కేబినెట్లో చోటు ఇవ్వాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది. అయితే ఇక్కడ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు లేరు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ లో చేరారు. ఆయన హైదరాబాద్ నుంచి కేబినెట్ బెర్త్ ను ఆశిస్తున్నారు. సామాజిక సమీకరణాలు కుదరని వారికి ఇతర పదవుల్ని రేవంత్ రెడ్డి కేటాయించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఏడాది కాలం పూర్తవుతున్నందున ఇంకా ఆలస్యం చేయడం మంచిది కాదని పార్టీ నేతలు కూడా నిరాశపడతారని అనుకుంటున్నారు. పెండింగ్ లో ఉన్న నామినేటెడ్ పోస్టులను కూడా వీలైనంత వేగంగాభర్తీ చేయనున్నారు.

# టీడీపీ కార్యాలయంపై దాడి కేసు

**- ముగిసిన సజ్జల రామకృష్ణారెడ్డి విచారణ**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి గురువారం మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆయనకు మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో పీఎస్‌కు వచ్చారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఇతర నేతలు ఉన్నారు. అయితే, సజ్జల ఒక్కరినే విచారణకు పోలీసులు అనుమతించారు. సజ్జలతో పాటు విచారణాధికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అయితే, దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని సజ్జలతో పాటు విచారణకు అనుమతించలేమని స్పష్టం చేశారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ, గ్రామీణ సీఐ శ్రీనివాసరావు ఆయన్ను విచారించారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ వద్ద భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ కేసుకు సంబంధించి 120వ నిందితుడిగా సజ్జల పేరును చేర్చారు. దీనిపై విచారణకు హాజరు కావాలని సజ్జలకు బుధవారం నోటీసులు ఇచ్చిన పోలీసులు గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల్లోపు విచారణకు హాజరు కావాలని పేర్కొన్నారు. దీంతో సజ్జల విచారణకు హాజరయ్యారు.



### అక్రమ కేసులతో వేధిస్తున్నారు

ప్రతిపక్ష నేతలపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని సజ్జల మండిపడ్డారు. విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ప్రజాసమస్యలను టీడీపీ గాలికి వదిలేసింది. కేవలం వైసీపీ నాయకులను మాత్రమే టార్గెట్ చేశారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తూ భయపెట్టాలని చూస్తున్నారు. విచారణ పేరుతో అడిగిన ప్రశ్నలే మళ్లీ అడుగుతున్నారు. ప్రజల దృష్టి మరల్చాలని చూస్తున్నారు. దాడి జరిగిన రోజు నేను మంగళగిరిలోనే లేను. రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తున్నారు. ఇప్పటికైనా టీడీపీ కక్షసాధింపులు మానుకోవాలి. కేసును పొడిగించాలనే సీఐడీకి అప్పగించారు. ఎల్‌వోసీ ఇవ్వడంపై కోర్టుకు వెళ్తాం.' అని సజ్జల పేర్కొన్నారు.

### న్యాయపోరాటం చేస్తాం

సజ్జల రామకృష్ణారెడ్డికి న్యాయస్థానం ఈ నెల 24 వరకూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తే ఈ నెల 10వ తేదీనే లుక్ అవుట్ నోటీసులు ఎలా ఇస్తారని లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు.

దాడి జరిగిన రోజు మంగళగిరికి సజ్జల 500 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు కోర్టుకు ఆధారాలు కూడా సమర్పించామని పోలీసులకు విచారించే అధికారం ఉన్నట్లు నిందితులకూ హక్కులు ఉన్నాయన్నారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసును రకరకాలుగా తిప్పుతున్నారని దీనిపై న్యాయపోరాటం చేస్తామని చెప్పారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588